# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వతపత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*


TANA YOUTH CONF: 19,20,21,22,23
ఉగాది కార్యక్రమము .. APRIL 16,88 .. PPS 5



TO

Non-Profit
Org.
Bulk Rate
US Postage

ADDRESS CORRECTION REQUESTED

APRIL 1988

# We May Not Be Legendary Yet . . . But We Will Be.

## WE ARE THE NEW APPLIANCE STORE IN QUEENS THAT OWES YOU EVERYTHING IT KNOWS.

We know which TV, which VCR, which refrigerator and telephone will make your home or office more enjoyable.
And we can suggest the best to fit your very personal needs—110 or 220.
But most of all, we know the value of prices that are real.

So Step Into :

**ATIF**

**ENTERPRISES**

& Choose Your

**WORLD CLASS APPLIANCE TODAY**

ASK FOR BABU NARSIAH

70–20 35th Avenue, Jackson Heights, NY 11372
Mon. to Sun. 10:30 to 7:30 All Major Credit Cards Accepted
IN NY CALL: (718) 565–8574
OUT OF NY CALL TOLL FREE: 1–800–331–7503

Specializing in transfer of residence.

మీ ఎలెక్ట్రానిక్ అప్లయన్సెస్ నిమిత్తం సరసమైన ధరలకు
**బాబు నరసయ్యను**
సంప్రదించండి.

## సృష్టికి మూలం

డాక్టర్ పల్లవి గైనకాలజిస్ట్. ఇంకా పెళ్ళి కాలేదు.

ఆవిడ ఆ మధ్య బొంబాయి వెళ్ళి, పిండం నుంచి సూది ద్వారా ఆమ్నియోటిక్ ద్రవాన్ని తీసి పరీక్షించి గర్భస్థ శిశువు ఆడో మగో తెలుసుకునే విధానాన్ని నేర్చుకుని వచ్చింది. ఆ ప్రాంతంలో ఆ విధానాన్ని నేర్చుకున్న మొదటి డాక్టర్ ఆవిడే. ఇంకేం! మూడు గర్భస్రావాలూ, ఆరు బేంక్ బేలన్సులూగా వర్ధిల్ల సాగింది ప్రాక్టీసు. మొదటి కాన్పులోనే కొడుకును కనేసి అత్తగారి చేత, ఆయనగారి చేత 'శభాష్' అనిపించు కోవాలనే అతివలు, అన్ని కాన్పుల్లోనూ కొడుకుల్నే కనేసి కావాల్సినంత కట్నాన్ని పిండుకోవాలనుకునే ముదితలు, ముందు కాన్పులో ఆడపిల్లల్ని కన్న తల్లులు, అందరూ పల్లవినే ఆశ్రయించసాగారు. కేవలం రెండు వందల యాభై రూపాయిల ఖర్చుతో పుట్టబోయే మైనస్ (ఆడ) ప్రాణిని మొగ్గలోనే త్రుంచేయ సాగారు.

* * *

డాక్టర్ పల్లవి ఈ మధ్యనే ప్రఖ్యాత న్యూరో సర్జన్ ప్రవీణ్‌ని పెళ్ళిచేసుకుంది. నెల తిరగ్గానే నెల తప్పింది. తన గర్భంలో రూపు దాల్చబోతున్నది ఆడపిల్లని తెలియగానే, అంతం చేయాలనుకుని, దగ్గరుండడానికి తల్లిని రప్పించుకుంది. విషయం విన్న ఆ తల్లి అంది కదా "నిన్ను కనే ముందు ఊహించకపోయినా, కన్న తర్వాత నేనలా అనుకుని వుంటే నువ్వెక్కడుండేదానివే అమ్మాయ్! అమ్మ కావడంలో ఆడదానికి వివక్ష కూడదు. తండ్రైనా, అన్నదమ్ముడైనా, కట్టుకున్న వాడైనా సుఖంగా వుంటే చూసి సంతోషించేవాడు మగ వాడు. తల్లిగా, చెల్లిగా, కూతురుగా కష్టకాలంలో ఆదుకునేది ఆడదే! ఆడది లేని సృష్టెక్కడుందే? అంతెందుకు! ఈ సమయంలో మీ నాన్నగార్ని పిలిపించుకోక, నన్ను పిలిపించుకున్నావేం?" నోట మాటరాక డాక్టర్ పల్లవి నిశ్చేష్టంగా తల్లినే చూడసాగింది.

—కె.వరలక్ష్మి

## న్యూసెన్స్

కోర్టులో విచారణ జరుగుతోంది.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ లేచి గొంతు సవరించుకొని చెప్పాడు.

"మి లార్డ్! ఈ ముగ్గురు నిందితులు ఒక పబ్లిక్ పార్కులో త్రాగి న్యూసెన్స్‌గా వ్యవహరించి, అక్కడి వాళ్ళపట్ల అమర్యాదకరంగా ప్రవర్తించి నానా అల్లరి చేసారు"

జడ్జి ముగ్గురు నిందితులను చూసాడు. ముగ్గురూ బోనుల్లో నిలబడివున్నారు. ఒక్కొక్కరికి పాతికేళ్ళు కూడా వుండవు.

వారిని చూచి జాలేసింది జడ్జికి.

ఒక్కొక్కరిని ప్రశ్నించాడు.

"మీ మీద చేసిన ఆరోపణ విన్నారుగా! చెప్పు నువ్వేం చేశావ్ పార్కులో" మొదటి వ్యక్తిని అడిగాడు.

"నేనేం చేయలేదు సార్! ఏమీ తోచక పార్కులోకి వచ్చాము. నేను చిన్న రాయిని తీసుకొని పార్కులోని ఫౌంటెనలోకి విసరసాగాను. అంతే. ఇంకేం చేయలేదు సార్" వినయంగా చెప్పాడు ఆ వ్యక్తి. ఆశ్చర్యపోయాడు జడ్జి.

'ఇదేమంత న్యూసెన్స్ వ్యవహారంలాలేదే! ఏమీ తోచక రాళ్లు తీసుకొని ఫౌంటెన్‌లోకి విసరడం మామూలే. ఈ కేసు కొట్టేయాలి. ఈ పోలీసులకు ఏ కేసూ దొరకక వీళ్ళను పట్టుకొచ్చారు' మనసులో నిశ్చయించుకున్నాడు జడ్జి.

"సరే నువ్వేం చేసావ్" రెండో వ్యక్తిని అడిగాడు.

"నేను కూడా రాళ్ళను నీటిలోకి విసిరాను సార్!" చెప్పాడు ఆ రెండో వ్యక్తి.

వారి మీద మరింత జాలి పెరిగింది జడ్జికి. ముగ్గురూ బుద్ధిమంతులులా కనబడ్డారు.

"నీవు కూడా రాళ్ళను నీటిలోకి విసిరావా?" అడిగాడు మూడో వ్యక్తిని.

"లేదు సార్ — నేనే రాయిని" చెప్పాడు ఆ వ్యక్తి.

— ఎ.ఫణిభూషణ్



# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సాహిత్య పత్రిక

సంపుటి: 5 ఏప్రిల్ 1988 సంచిక: 4

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
**(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)**
**3 Darby Road, Somerset, NJ 08873**

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1988 & 1989**

**President**
Mr. Rama K. Chalikonda
(201) 873-2420

**Vice President & Chairperson, Community Affairs**
Mr. Mahesh Saladi
(718) 458-6290

**Secretary**
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick, NJ 08816
(201) 821-4268

**Treasurer**
Mr. Krishna Vemuri
(201) 249-8468

**Committee Chairpersons**

**Annual Events**
Ms. Madhavi Vemuri
(201) 251-4983

**Membership Services**
Ms. Prema Reddy
(201) 876-9138

**Special Programs**
Dr. M.D.N. Rao
(201) 627-8245

**Philanthrophic Projects**
Ms. Vijayalakshmi Chimmiri
(718) 445-6098

**Youth Activities**
Ms. Bharathi Kintala
(201) 580-0991



Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



**We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.**


ముఖచిత్రం: "మా జానకి చెట్టపట్టగ మహారాజువైతివి." చిత్రకారుడు: తాడికొండ శివకుమార శర్మ, PISCATAWAY, N.J.

## మా మాట:

మన ఉగాది కార్యక్రమము ఏప్రిల్ 16వ తేదీకి మార్చబడిందని ఈపాటికి మీకందరకూ తెలిసే వుంటుంది. ఉగాది అయిన తరువాత ఇంచుమించు నెలరోజుల తరువాత ఈ కార్యక్రమం జరుపుకోవటమేమిటా అని మనలో కొందరు అనుకుంటూండవచ్చు. నూతన వర్షానికి తగినంత వ్యవధి లేకపోవడం ఈ మార్పుకి ముఖ్య కారణం. ఇకపోతే, ఉగాది వసంతాగమనానికి చిహ్నంగా నూతన శోభలను ఆహ్వానిస్తూ మనం జరుపుకునే సంవత్సరాది. ఆ లెక్కన చూసుకుంటే, ఈ వాతావరణానికి అలవాటుపడ్డ మనకు, ఇప్పుడిప్పుడే చలికాలం పోయి ఎటుచూసినా వసంతశోభలు కనబడుతున్నాయి కాబట్టి, ఆవిధంగా మన కార్యక్రమాన్ని సర్ది పుచ్చుకోవచ్చేమో!

ఇంకొక ముఖ్యాంశం. ఈ సంవత్సరం కార్యక్రమంలో మార్పు చేయబోతున్నాం. ముందు విందుభోజనం, ఆపై సాంస్కృతిక కార్యక్రమం మొదలుపెట్టబోతున్న విషయం మీరందరూ గమనించే వుంటారు. మన మహిళాసభ్యులు ఆ రోజంతా వంటలు చేయడమే కాకుండా, కార్యక్రమమవుతున్నంత సేపూ Cafeteria లోనే వుండవలసి వస్తోంది. సాంస్కృతిక కాంశాలు చూసే అవకాశం కలగడం లేదు. ఈసారి ఈ మార్పుల వల్ల ముందు భోజనాలయిపోతే, కార్యకర్తలు, వంటలలో సాయంచేసిన వారూ అందరితోపాటు కార్యక్రమాన్ని చూసి ఆనందించగలరనే మా అభిప్రాయం. ఈ మార్పువల్ల ఎవరికీ ఇబ్బంది కలగకూడదనే మా అభిమతం. మీరు సమయానికి వచ్చి సహకారం అందించగలరనే మా కోరిక, ఆశయం.

ఇంతే మరి — చలికొండ రామకృష్ణ —

## విషయసూచిక ..........INDEX:


1. సృష్టికి మూలం .. కథ .... కె. వరలక్ష్మి .... 3
2. న్యూసెన్స్ .... కథ .... వి. ఫణిభూషణ్ .... 3
3. మా మాట .... 4
4. ఉగాది కార్యక్రమము .... 5
5. ఈ సంచిక గురించి .... 7
6. కొత్త సీసాలో పాతసారా .. కథ .. యర్రగుంట్ల రఘునాథరావు .... 8,9
7. మల్లెలు ... గేయం ... మందరపు హైమవతి .... 9
8. గళ్ళ నుడికట్టు ... బంగారు సరోజినీదేవి .... 10
9. దేవుడిచ్చిన పవిత్ర మనుషులు .. బంగారు సరోజినీదేవి .... 10
.... 11
10. 20 QUESTIONS ... KU RAO .... 12,13
11. గెలుపు .. కథ ... డి. సుజాతాదేవి
12. కందుకూరి వీరేశలింగము ... ఇందిర .... 15
13. WHY CAN'T WE LOSE WEIGHT EASILY ... KV RAO .... 16
14. TAXES ... DAMA VENKAIAH .... 17
15. MATRIMONIAL .... 18
16. TANA YOUTH CONFERENCE .... 19,20,21,22,23
17. ప్రేమంటే ... కథ .... వెన్నెల సుధ .... 24,25
18. పెళ్ళిరు పెళ్ళి ... కథ ... పేయస్వి మురళి .... 27,28,29
19. తనదాకా వస్తే ... కథ ... వి. రంగ .... 29,31
20. పదహారు సురురాజులు ... కథ .. ప్రయాగ రామకృష్ణ .... 28
21. WORLD PUZZLE ... ANUPAMA KATTOJU .... 30
22. PEN PAL CONNECTION .... 31
23. సుందరకాండము .. ఉషశ్రీ .... 32,33
24. మందర మకరందాలు .. సినారె .... 33
25. ఎండాకాలంలో ఒక రోజు .. గేయం .. నిఖిలేశ్వర్ .... 33
26. లలితకళల సంవాదము .. కథ .. విజయలక్ష్మి రామకృష్ణన్ .... 34,35
27. నేటి విజయానికి నాంది .. గేయం .. సౌభాగ్య .... 34
28. Application Form .... 36
29. ANSWERS TO 20 QUESTIONS .... 37
30. QUESTION OF THE MONTH .... 37



ADVERTISERS: 1. Ali Enterprises 25 2. ATIF 2, 3. B&A Security 4. Bank of Baroda 30, 5. Bank of India 13, 6. Chand Palace 34 7. Century 21 14, 8. Dama 11, 9. Delhi Palace 33, 10. Coral & Jade 7, 11. India Bazaar 34, 12. Jewels India 3, 13. Kamala Enterprises 14, 14. Kasturi Potharaj 34, 15. Krishna Vempaty 14, 16. Lakshmi Palace 26, 17. Lakshmi Vadapalli 14, 18. Madras Sari Center 29, 19. Murthy Mukkavilli 6, 20. Paul Rajan 6, 21. Prasad Gudavalli 26, 22. Priya Fabrics 15, 23. Radhika Nagubandi 24. R.K. Video 6, 25. Ramalakshmi Yerramilli 18, 26. Sapna Sarees 39, 27. Sam & Raj 40, 28. Sari Emporium 10 29. Shobha Sarees 38, 30. Skyline Travels 31, 31. State Bank of India 32 32. Thoga Viswam 36, 33. Vijaya Radhkrishna 36, 34. Vaikunta Murty Gulivindala 26 35. VRD Systems 6, 36. Neetha Corals 26



**The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

THE TELUGU FINE ARTS SOCIETY, INC.

proudly presents

**********************************

A GRAND VIBHAVA UGADI CELEBRATIONS

**********************************

APRIL 16, 1988, SATURDAY EVENING

5.00 P.M. TO 10.00 P.M.

UGADI FUNCTION AT CONACKAMACK MIDDLE SCHOOL, WITHERSPOON ST. PISCATAWAY, NJ

1. Dinner: 5.00 P.M. to 6.30 P.M.
2. Prayer
3. President's Remarks
4. Classical Dances
5. Songs
6. Puppet Show
7. Folk Dances
8. Play: Morristown Telugu School Children
9. "INTLO PORU - VEEDHILO HORU" Play by Ladies
10. Vote of Thanks

Those who are willing to participate please call:
Mr. Ramakrishna Chalikonda (201) 873-2420
Ms. Madhavi Vemuri (201) 252-4983
Ms. Vijayalakshmi Chimmiri (718) 445-6098

NOTE: Dinner is served between 5 - 6.30pm Cafeteria will be clsoed after 6.30 P.M. Please come on time.

# తెలుగు కళా సమితి

సగర్వంగా సమర్పించు

## విభవ ఉగాది వేడుకలు

ఏప్రిల్ 16, 1988, శనివారం

సాయంత్రం 5 నుండి 10 గం॥ వరకు

కార్యక్రమము

1. విందు: 5.00 నుండి 6:30 P.M. వరకు
2. ప్రార్థన
3. అధ్యక్షుని స్వాగతం
4. శాస్త్రీయ నాట్యములు
5. పాటలు
6. తోలు బొమ్మలాట
7. జానపద నృత్యములు
8. నాటిక: మారిస్‌టౌను తెలుగు స్కూలు పిల్లలచే
9. "ఇంట్లో పోరు - వీధిలో హోరు" నాటిక: అంతా మహిళలచే
10. వందన సమర్పణ

కార్యక్రమములో పాల్గొనదలచినవారు
శ్రీ చలికొండ రామకృష్ణ (201) 873-2420
శ్రీమతి వేమూరి మాధవి (201) 251-4983
శ్రీమతి చిమ్మిరి విజయలక్ష్మి (718) 445-6098
గారలను పిలవ ప్రార్థన.

సూచన: విందు సాయంత్రము 5 నుండి ఆరు గంటల 30 నిముషముల వరకు మాత్రమే. 6.30 తరువాత CAFETERIA మూసివేయబడును.

**DONATION: MEMBER ADULTS: $5, NON-MEMBER ADULTS: $7, CHILDREN (BELOW 18 YRS.): $3**

Directions: 1. **On 287 North** in New Jersey take exit for South Randolphville Road, After ramp make a right. At light, make a left onto Old NewBrunswick Road. This Road becomes Hoes Lane after Centennial Avenue. After about 5 or 6 lights make a right onto Park Avenue. Make the first right onto Witherspoon Street. School is ¼ mile on the right. **On 287 South** take the eixt for Possumtown Road in Piscataway. After ramp make a right. At light make a left onto Centennial Avenue. Before the next light make a right onto Hoes Lane. After 5 or 6 lights make a right onto Park Avenue. Make the first right onto Witherspoon street. ¼mile on right is the school. **From NY take 278 West to 440 South to Outer bridge Crossing to 287 North. NJ Turnpike to Exit 9 to Routhe 18 North to Route 1 North to 287 North.** Garden State Parkway South to Exit 130 to Route 1 South to Route 287 North. Garden state Parkway North to 287 North. Route 1 North or South to 287 North. On 287 North follow above directions.

# P A U L R. R A J A N

## ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

2 LINCOLN HIGHWAY
EDISON, NEW JERSEY 08820
Phone: (201) 321-1991

Member of NJ & NY Bar

Professional Quality Transfer of
VIDEO TAPE through

# DIGITAL SYSTEM

(From PAL (for India/Pakistan) to NTSC
(for U.S./Canada) or NTSC to PAL)
FREE PICK-UP and FREE
DELIVERY DOOR-TO-DOOR
ANYWHERE IN THE U.S./CANADA
AT NO EXTRA CHARGE.
Transfer done at very competitive rates.
NO FLICKERING • NO COLOR DROP • COPY AS GOOD AS THE ORIGINAL




**Ask for Sam**
# R.K. VIDEO DUB INC.
60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377
CALL TOLL FREE 1-800-851-8514 (Outside N.Y. State)
IN N.Y. STATE, CALL
(718) 639-2881 • (718) 779-5144 • (718) 429-2757
IN CANADA, CALL TOLL FREE 1-800-263-8181
Ask for Rita or John
IN FLORIDA, CALL (305) 372-9443

MURTHY V. MUKKAVALLI

Certified Public Accountant

offers

Professional Services In :

* Taxation *
* Auditing *
* Budgeting *
* Accounting *
* Cash Management *
* Financial Planning *

97-25, 64th Avenue
Rego Park, N.Y. 11374.

Bus : (718)830-9221
Res : (718)544-4043

# V R D S Y S T E M S

## CONSULTANTS

SPECIALIZES
IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

ఈ సంచిక గురించి:

"చెట్టపట్టాల్ వేసుక దేశస్థులంతా నడువవలెనోయ్" అని ప్రబోధించారు గురజాడ. దేశ, మత, వేష భాషలలో పాటు రంగులో కూడా వ్యత్యాసం కనబడుతూన్న అమెరికాలో స్నేహమాధుర్యాలు పెంపొందించుకొనవలెనంటే మన కృషి ఎంతో అవసరము. ముందు మనలోని తారతమ్యాలు మరిచిపోవాలి. సాంఘిక వ్యవస్థలలో మార్పులు తెచ్చుకోవాలి. మన వేషభాషలు వేరైనా సంస్కృతి ఒకటే నని, ఇతర సంస్కృతులకేమీ తీసిపోదనీ చెప్పుకోగలగాలి. మన సంప్రదాయములు, జీవనరీతుల గురించి, పదిమందికీ చెప్పగలగాలి. మన నడవడిక, ఇతరుల అలవాట్లు పరస్పరం అర్థంచేసుకునేటట్లు చేయగలగాలి. మన సంస్కృతి ఎందులోనూ తీసిపోదని మన పిల్లలకు బోధించి, వారికి వలస వచ్చిన దేశపు రీతులలో ఎలా సమన్వయం కుదరగలదో చెప్పాలి. ఒక్క ధన సంపాదన వల్ల ఈ విషయాలేమీ సాధించలేము. ఈ సంచికలోని కథలు ఈ విషయాలనే స్పష్టం చేస్తున్నాయి.

మన వ్యవస్థలోని హెచ్చు తగ్గుల వల్ల కలిగే అనర్థాలు ఎలా వుంటాయో చూపించబడింది 1968వ సంవత్సరంలో రచించబడ్డ "కొత్త సీసాలో పాత సారా" (పే. 8). "గెలుపు" కథలో మనిషిలోని మానవత్వము కంటే అతను సంపాదించే రూకల మీదే ఆసక్తి వుంటుందనీ, కొన్ని వత్సరాలు వేరుగా వుంటే ఆప్యాయతలు కూడా లోపిస్తాయని చెప్పబడింది (పే.12) సహజీవనం, ఒకరికొకరు మిత్రులుగా ఎందుకుండాలో నిరూపించబడింది "లతాకీటక సంవాదము" లో (పే.34). మనిషిలో వుండవలసిన గుణాలను, వాటి విశిష్టతను గూర్చి వివరించబడింది "పదహారు గురు రాజులు" కథలో (పే. 28).

ఈ మధ్య ఈ దేశంలో కూడా కట్నాల వ్యవహారాలు జరుగుతున్నాయని వినికిడి. ఈ దురాచారమును మాన్పించాలని కందుకూరి వీరేశలింగము గారి వంటి పెద్దలు ఎంతో పాటుపడ్డారు. ఆయన గూర్చిన వ్యాసం, 140వ జన్మదినోత్సవ సందర్భంగా 15వ పేజీలో వుంది. ఏప్రిల్ 16న మన సంఘసభ్యులు కేవలం మహిళలచే నాటకను ప్రదర్శిస్తున్నారు. స్త్రీ పురుషుల కిద్దరికీ ఒకే నీతి వర్తిస్తుందనీ, అలా కాకపోతే కలిగే అనర్థాల గురించి చెప్పబడింది "ప్రేమంటే" లో (పే. 24). పురుషాధిక్యత లాభం లేదని "పొట్లూరు పెళ్ళి" చెప్తోంది (పే.27). స్త్రీ జాతి యొక్క ఔన్నత్యాన్ని, అవసరం గూర్చి కొన్ని వాక్యాలలో చెప్పబడింది "సృష్టికి మూలం" లో (పే.3). "దేవుడిచ్చిన పనిమనుషులు" లో తమ పనులు తామే చేసుకోవడంలో గల తృప్తిని గూర్చి చెప్పబడింది (పే.10). ఈ కథాకేళి పాఠకులందరకూ ఆనందం చేకూర్చగలదని ఆశిస్తూ, ఈ సుగుణాలను తమ పిల్లలకు చెప్పగలరని అనుకొంటున్నాం.

మన చిన్నతనములో ఎన్నో నీతికథలను పుస్తకాలద్వారానో, దగ్గరలో వున్న పెద్దలద్వారానో, స్నేహితులద్వారానో విని మనకు తెలియకుండానే వాటిలోని నీతి మనలో జీర్ణించుకపోయి మన నడతలలో ఇమిడి పోయాయి. ఇక్కడ మన పిల్లలకు మనమే బోధించాలి. ఈ సందర్భంగా జూలై 2,3 తేదీలలో డిట్రాయిట్ లో యువజన సమావేశం జరుగుతున్నది. వివరాలకు పే.19-23, చూడండి. అందులో అందరూ పాల్గొని ఒక నిర్దిష్టమైన, ఆచరణ యోగ్యమైన పథకాలను, ప్రణాళికలను ఏర్పరుస్తారని ఆశిద్దాం. ఇవన్నీ ఏదో రెండు సంవత్సరములకొకసారి జరిగే "తమాషా"గా వుండకూడదు.

"తెలుగు జ్యోతి" గత నాలుగు సంవత్సరాలుగా నిరవధికంగా ప్రతి మాసమూ వెలువడుతున్నది. ఈ పత్రికనుపయోగించుకోవడం మీ చేతుల్లోనే వుంది. దీన్ని గురించిన మీ అభిప్రాయములను తెలుపవలసిందిగా కోరుతున్నాం.

.... కిడాంబి రఘునాథ్ ... సంపాదకులు



# కొత్త సీసాలో పాత సారా

యర్రగుంట్ల రఘునాథరావు, EDISON NJ

అదొక పల్లెటూరు. పొలాల గట్లమీద పోతున్నారొక తండ్రి, కొడుకు. తండ్రి కొడుకు భుజంమీద చెయ్యి వేసేడు. రెండో చేతితో చుట్టూవున్న పొలాలు చూపిస్తూ అన్నాడు:

"నాయనా ప్రసాదూ! ఈ పొలాలన్నీ ఈ రోజున నావి రేపు నీవి. అయితే ఈ సంపదని నీకు అప్పజెప్పడానికి ముందు నాదో హెచ్చరిక. నువ్వు కమ్మవాడివన్న సంగతి మర్చిపోకు. మన కులగౌరవం నిలబెట్టు. మన కమ్మవాళ్ళ ఉన్నతికోసం పాటుపడు. నువ్వు అనుభవించగా మిగిలిన సంపద ఆంధ్రదేశంలో కమ్మవారిదే పై చెయ్యిగా ఉండడానికి ఖర్చుపెట్టు. మా తరం వాళ్ళం కమ్మ బ్రాహ్మల్ని సృష్టించేం. కమ్మ హాస్టళ్ళు కట్టేం. కమ్మ కాలేజీలకోసం ప్రయత్నం చేస్తున్నాం. నీ తరంవాళ్ళు కమ్మ యూనివర్సిటీకోసం పాటుపడాలి ప్రపంచంలో తన్నుమాలిన ధర్మం లేదు కదా? ఏమంటావ్?" కొడుకు అంగీకారంగా తల ఊపేడు. తండ్రి మళ్ళీ ఉత్సాహంగా చెప్పుకుపోయేడు. "ఇదంతా ఎందువల్ల చెప్పేనంటే, నువ్వు పెద్ద చదువులకి అమెరికా వెళుతున్నావు. అక్కడ నీవేవో పిచ్చి పిచ్చి ఆదర్శాలు బుర్రలోకి ఎక్కించుకొని రాగలవు. మనదేశం ముందుకి పోవడానికి కులాలు అర్థంలేని ఆటంకాలు అని అనుకోగలవు. అది చాలా తప్పు. కులభేదాలవల్ల మనకెంత లాభమో నీకు తెలుసా? మన పొలాల్లో పని చేస్తున్న ఈ తక్కువ కులాల వాళ్ళంతా మన చెప్పుచేతల్లో ఎందుకుంటున్నారు? ఈ వెధవలు మనమంటే ఎందుకలా హడలి ఛస్తున్నారు.

కొడుకు అర్థమైనట్టు మళ్ళీ తల ఆడించేడు. తండ్రి సంతృప్తిగా నవ్వేడు.

* * *

అదొక పట్నం. ఆ పట్నంలోని మెయిన్‌రోడ్డు నేషనల్ హైవే మీద ఉంది. అందుచేత ఆ ఒక్క రోడ్డుమాత్రం బాగా వెడల్పుగా ఉంటుంది. ఊళ్లో మిగతారోడ్లు చాలావరకు సందులే. ఆ సందుల్ని ఊళ్లోవాళ్ళు వీధులు అని పిల్చుకుంటారు. అటువంటి సందు వీధిలో ఒక మేడ. ఆ మేడమీద గదిలో ఒక తండ్రి కొడుకు భుజంమీద ఒక చెయ్యి వేసేడు. రెండో చేతితో గది కిటికీలోంచి బయటికి చూపిస్తూ "నాయనా! ఈ మహానగరం ఎవరిది? మన రెడ్లది కొన్ని వందల సంవత్సరాలుగా మన రెడ్డిరాజుల కాలంనుంచి ఈ చుట్టుపక్కల దేశం అంతా మనకింద ఉండింది."

కొడుకు శ్రద్ధగా తలఊపేడు.

'ఈ మహానగరం ఇంతపేరు సంపాదించుకోవడానికి కారణం ఎవరు? మన రెడ్లే. ఈ ఊరునుంచి మనం ఎంతమంది మంత్రులని కేంద్రానికీ, రాష్ట్రానికీ సప్లయి చెయ్యలేదు? అయితే వాళ్ళని మేము ఎలక్షన్లలో గెలిపించేముందు ఒక్కటే హెచ్చరిక చేసేం. ఎవడో కవి ఏమన్నాడు? "ఏదేశమేగినా ఎందు కాలిడినా — నిలుపరా నీజాతి నిండు గౌరవము" అన్నాడు. అందుచేత మీరు మంత్రులుగా అయిన తర్వాత మన రెడ్డిజాతి నిండు గౌరవాన్ని నిలబెట్టాలి. మర్చిపోవద్దు. మన రెడ్లంతా బాగుపడుతూ ఉంటే తెలుగుదేశంకూడా బాగుపడ్డట్టేకదా? తెలుగుదేశం బాగుపడితే భారతదేశం బాగుపడ్డట్టేకదా?'

కొడుకు అంగీకారంగా తలూపేడు, తండ్రి సంతోషించేడు. 'నువ్వు కలకత్తాలో పెద్ద చదువులకి పోతున్నావు. అక్కడ ఈబెంగాళీవాళ్ళతోనూ హిందూస్తానీ వాళ్ళతోనూ సహవాసంచేసి ఏవేవో పిచ్చిపిచ్చి ఆలోచనలు బుర్రలోకి ఎక్కించుకొని రాగలవు. మనమంతా ఒకే భారతజాతివాళ్ళం అని ఎవడైనా తెలివితక్కువవాడు నీకు చెప్పగలడు నువ్వు వెంటనే ఒప్పుకో కాని నమ్మకు. మనదేశంలో నాలుగుజాతులున్నాయి. 'బ్రాహ్మణ, వైశ్య, రెడ్డి, కమ్మ. 'మాల' అని మరోజాతి ఉన్నారు. కాని వాళ్ళు సరిగ్గా మనుష్యుల్లోకి లెక్కరారు. వాళ్ళని మేమంవరం జంతువుల్లా వాడుకుంటాం. అందుచేత వాళ్ళని వదిలిపెట్టేను. ఈ పరమసత్యాన్ని గుర్తుంచుకో. మన రెడ్డిజాతి ఔన్నత్యం కోసం పాటుపడు. అప్పుడే నువ్వు బాగుపడతావు ముందుకు వెళతావు.'

కొడుకు జ్ఞానోదయం అయినట్టు కళ్ళుమూసి తలఊపేడు. తండ్రి సంతృప్తిగా నవ్వుతున్నాడు.

* * *

అదొక కాలేజి. మేడమీద ఒకగది తలుపుమీద బోర్డు ఒకటిఉంది: 'ప్రిన్సిపాల్: బ్రహ్మశ్రీ బ్రాహ్మణపల్లి సుబ్రహ్మణ్యం పంతులుగారు' ఆ గదిలోపల ఒక తండ్రి కొడుకు నిల్చుని-మాట్లాడుకుంటున్నారు. తండ్రి కొడుకు భుజంమీద ఒక చెయ్యి వేసేడు. రెండో చేతితో కాలేజీ ఆవరణంతా చూపిస్తూ 'నాయనా శాస్త్రీ! ఈ కాలేజీ ఈ ఊరి జమీందారుగారు కట్టేరు వారి దివానుగా ఉండేవారు మానాన్నగారు. ఆ విధంగా ఈ కాలేజీ మన బ్రాహ్మణుల హయాంలోకి వచ్చింది. ఈకాలేజీ మూలంగా మన బ్రాహ్మణులు ఎంతమంది బాగుపడుతున్నారో తెలుసా? ఇక్కడున్న లెక్చరర్లంతా మనవాళ్ళే. నువ్వు పెద్ద చదువులకి కాశీ వెళుతున్నావు. అటునుంచి వచ్చేక ఈకాలేజీలో నీకో స్థానం ఉంచుతాను. తర్వాత ఈ కాలేజీకి ప్రిన్సిపాల్‌వౌతావు. అప్పుడు ఈ సాంప్రదాయాన్ని నువ్వు కన్‌టిన్యూ చెయ్యాలి. అన్ని కులాలలోనూ బ్రాహ్మణులదే ఎప్పటికైనా పై చెయ్యి అని నిరూపించాలి. ఏమంటావ్?'

కొడుకు అర్థమైనట్లు తల ఊపేడు తండ్రి సంతోషించేడు 'బ్రాహ్మణులంటే ఎవరు? అపరబ్రహ్మలు. బ్రహ్మదేవుడు మనుష్యుల్ని సృష్టించేడు, మనం కులాల్ని సృష్టించేం. మన ముత్తాతలు బ్రాహ్మణ, వైశ్య, క్షత్రియ, శూద్ర అని నాలుగు కులాలే సృష్టించేరు. మనం అంతకన్న ఓమెట్టు పైకిపోయేం. 'మాల' అనే మరో కులాన్ని సృష్టించేం. బ్రాహ్మణుల్లో వైదీకులు, నియోగులు అనే ఇద్దరు బ్రాహ్మణుల్ని సృష్టించేం. చూసేవా మన ఘనత!'

తండ్రి గర్వంగా కొడుకువైపు చూసేడు. కొడుకు భక్తిభావంతో తలవంచేడు. తండ్రి మళ్ళీ ప్రారంభించేడు.

'మా తండ్రిగారి హయాంలో ఎలా ఉండేదో తెలుసా? మాదిగవాడు చెప్పులుకుట్టి తీసుకొస్తే బ్రాహ్మణవీధి చివ్వరని నిలబడి కేకెయ్యాల్సిందే. వీధిలో నడవడానికేనా అర్హత ఉండేదికాదు. ఇప్పుడా రోజులు మారేయి. మిగతా శూద్రులు బాగా మేలుకొని మనమీద తిరగబడుతున్నారు. కాని ఈ మాలవాళ్ళు మాత్రం ఇంకా మన కంట్రోల్‌లోనే ఉన్నారు. ఏది ఎలా ఉంటేనేం? మన బ్రాహ్మలకున్న పవిత్రత, నిజాయితీ, మిగతా కులాల వాళ్ళకి లేవు. ఇంతకీ ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే కాశీలో ఈ రెడ్లు కమ్మవాళ్ళు, మాల, మాదిగ మొదలయిన అడ్డమైన వాళ్ళతో తిరిగి చెడిపోకు. వాళ్ళు మాంసాలు తింటారు, తాగుతారు. నువ్వటువంటి పాపపు పనులు చెయ్యకు. ఒకవేళ చెయ్యాలని బుద్ధిపుట్టినా చాటుగా చెయ్యి. నలుగురుకీ తెలిసేటట్టు చెయ్యవద్దు. ఇంకో చిన్న విషయం, మనం వైదీకులం. అందుచేత ఈ నియోగపు ముండాకొడుకులుంటారే, వాళ్ళనికూడా ఎడంగానే ఉంచు. నువ్వు బ్రాహ్మణులకోసం పాటుపడ్డా, బ్రాహ్మణుల్లో వైదీకుల బాగుకోసం కృషి చెయ్యి. తన్నుమాలిన ధర్మం ప్రపంచంలో లేదు కదా?"

కొడుకు వినయంతో తలవంచేడు. తండ్రి కొడుకుని ఆశీర్వదించేడు.

* * *

ప్రసాదూ, రెడ్డి, శాస్త్రి ఒకే రైలు బండిలో కలకత్తావరకు ప్రయాణంచేసేరు. ప్రసాదు కూర్చున్న బెర్తుమీద జాగా ఉన్నా శాస్త్రి కూర్చుంటానంటే వీలు లేదన్నాడు. రెడ్డికి మరొక రెడ్డి జాగా యిచ్చారు. శాస్త్రికి ఒక సాయిబు జాగా యిస్తే అయిష్టంగా ముఖం చిట్లించి సాయిబుకి శాస్త్రి ఎడంగా కూర్చున్నాడు. డైనింగ్‌కార్‌లో ముగ్గురూ మూడు జాగాల్లో భోజనానికి కూర్చున్నారు. టికెట్ కలక్టర్ చెకింగ్‌కి వస్తే "వీడిదగ్గర విత్‌అవుట్ టికెట్ ఉన్నట్టుంది. పట్టుకోండి" అన్నాడు శాస్త్రి ప్రసాద్‌ని చూపిస్తూ. రైల్వేపోలీసుని పిలిచి "వాడి సూట్‌కేసులో దొంగ నోట్లున్నట్టు అనుమానంగా ఉంది. కొంచెం తనిఖీ చెయ్యండి" అన్నాడు ప్రసాదు శాస్త్రిని చూపిస్తూ. రెడ్డిద్దరూ కాంట్రాక్టు బ్రిడ్జి ఆడడానికి తోడుకోసం కంపార్టుమెంటంతా వెదికేరు. కాని ప్రసాద్‌ని, శాస్త్రిని మాత్రం పిలవలేదు.

* * *

ఖరగ్‌పూర్‌లో ఒక తెలుగు కుటుంబం కంపార్టుమెంటులోకి ఎక్కేరు.

"మీదే ఊరండీ?" అని అడిగేడు ప్రసాదు.

"మాది తెనాలి" అన్నాడు ఖరగ్‌పూర్‌లో బండి ఎక్కిన ఆసామీ.

"మీ పేరు."

"సుబ్బారావు."

"మీదే కులం?"

సుబ్బారావు భార్యవైపు చూసేడు, ఆమె నవ్వింది.

"నేను తెలుగువాణ్ణి" అన్నాడాయన కూడా నవ్వుతూ. ప్రసాద్‌కి

ఈ మధ్య జెర్సీ సిటీ లో 'డాట్ బస్టర్స్' అనే మూక అక్కడి భారత ప్రజలపై అత్యాచారాలు మొదలుపెట్టారు. పోయిన వారం ఈ మూకకు మూలమైన వారిని పోలీసులు బంధించారు."
1968 లో ప్రచురితమైన ఈ కథ క్రొత్త ఆలోచనలను స్ఫురింపజేసింది.
శ్రీ యర్రగుంట్ల రఘునాథరావుగారు కథకులుగానే గాక, మహానటులు, దర్శకులు, నాటకరచయితలు కూడా. ప్రస్తుతం ఎడిసన్ లో కుటుంబంతో స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. మన సంఘ సభ్యులు పెక్కు కార్యక్రమములలో ఉత్సవంగా పాల్గొంటూంటారు.
ఈ కథ "ఊరు నిద్రపోయింది" కథల సంపుటం నుండి కృతజ్ఞతలతో స్వీకరించాము.

మృతునికి నిజమైన స్మృతి మందిరం మనిషి హృదయమే. —జాంకాక్టో

* * *

ఇష్టపడిన పనిచేయడం కంటె చేస్తున్న పనిమీద ఇష్టం పెంచుకోవడంవల్లనే బతుకులో ఆనందం పెరుగుతుంది.

—గెథే

* * *

మొదట వాంఛ వెనుక ఉప్పతిల్లే వాంఛల పరంపరను నిరోధించడంకన్న ప్రథమ వాంఛను తుంచడమే సులభతర కార్యము.

—లా రోష్ ఫొకా

* * *

మనిషి రోజూ తల దువ్వుకుని చక్కబరుచుకుంటాడు గదా? అలాగే తన హృదయాన్నీ ఎందుకు చక్కబరుచుకోడు?

—చైనీస్ సామెత

* * *

ఒక మనిషి చదివే పుస్తకాలూ, చేసే స్నేహాలూ, ఒప్పుకొన్న తప్పులూ అతడి వ్యక్తిత్వాన్ని ప్రకటిస్తాయి.

—ఒక సామెత

* * *

ప్రపంచానికి అసాధారణ మానవులే వికాసాన్ని ఇస్తారు. అయితే దీనికి స్థిరత్వాన్ని ఇచ్చేది సగటు మనుషులే.

—పాల్ వాలెరీ

* * *

స్వేచ్ఛాపూరితమైన పత్రికా ప్రపంచంలో మంచీ ఉండొచ్చు, చెడుగూ వుండొచ్చు. కానీ, స్వేచ్ఛ లోపిస్తే పత్రికలలో చెడుతప్ప మరేమీ వికసించదు.

—ఆల్బర్ట్ కామస్

* * *

హాస్యపు జల్లు మనిషి మహనీయతకు నిర్వచనం. మనిషి బతుకు బాటలో ఎదురయే వస్తుగుణ జీవవిశేషాల మీద అతడి ఆధిక్యానికి హాస్యం విశిష్ట ప్రకటన.

—రోమన్ గారీ

సేకరణ :

వేదం సుశీలా శేఖరమ్

కోపం వచ్చి ముఖం రెండో వైపుకి తిప్పుకున్నాడు. సుబ్బారావుగారి అబ్బాయి రెడ్డి దగ్గరికి వెళ్ళేడు.

"నీ పేరేమిటబ్బాయ్?" అన్నాడు రెడ్డి.

కుర్రవాడు అర్థంకానట్టు ముఖం పెట్టేడు. సుబ్బారావు భార్య హిందీలో 'నీ పేరేమిటని అడుగుతున్నారు చెప్పు' అంది కుర్రవాడితో.

'మేరానామ్ సురేష్ హై' అన్నాడు వాడు రెడ్డితో.

'మీ అబ్బాయికి తెలుగు రాదా?' అన్నాడు శాస్త్రి సుబ్బారావుతో.

'రాదండీ, మేమీ ఉత్తర దేశాల్లో చాలా సంవత్సరాలుగా ఉండి పోయేం' అన్నాడు సుబ్బారావు.

'ఉండిపోతే మాత్రం? మీరు ఇంట్లో తెలుగు నేర్పలేదా?' అన్నాడు శాస్త్రి.

'అంత అవసరమేమొచ్చిందీ?' అన్నాడు సుబ్బారావు.

'అవసరం ఎంతైనా ఉంది, మీ కుర్రవాడు పెద్దయేక వాడికి మీరు పెళ్ళి చేయాలా? అప్పుడెవరికి చేస్తారు?' అన్నాడు శాస్త్రి.

'ఆ! అప్పటికి ఎవరో అమ్మాయి దొరక్కపోతుందా?' అన్నాడు సుబ్బారావు నవ్వుతూ.

"నవ్వులాటలు కాదు. ఇది చాలా పెద్ద సమస్య అవుతుందీ! మిగతా భాషల వాళ్ళెవరూ మీ అబ్బాయికి పిల్లనివ్వరు గదా? ఇక తెలుగువాళ్ళి తెలుగువాడికి తెలుగు పిల్ల నెవరిస్తారు?"

సుబ్బారావు భార్య బిగ్గరగా నవ్వింది

"మీలాటి వెర్రి బాపనోడెవడైనా యివ్వడా?" అందామె. శాస్త్రి ముఖం కందింది. "నేను బ్రాహ్మణ్ణని ఎలా పోల్చేరు?" అన్నాడు కొంచెం ఆశ్చర్యంగా, సుబ్బారావు సీరియస్‌గా అన్నాడు.

"ఆ మాత్రం పోల్చలేమా? ఆ ముఖ వర్చస్సు, స్వచ్ఛమైన మీ మాటల తీరూ, మీ మాటలలో ఉన్న సంస్కారం ..." సుబ్బారావు మాటలలో వ్యంగ్యం, హేళన ఉన్నాయి. "మరో చిన్న విషయం నాదో కులం. నా భార్యదో కులం. తెలుగు నేర్చుకున్నా మా అబ్బాయికి ఏ కులంవారు పిల్లనిస్తారు?"

• • •

కాలిఫోర్నియాలో ప్రసాద్‌ని ఒక స్నేహితుడు రిసీవ్ చేసుకున్నాడు. ఆ స్నేహితుడు ఒక నీగ్రో ఇంట్లో పేయింగ్ గెస్ట్‌గా ఉంటున్నాడు. ప్రసాద్‌కి కష్టమనిపించింది. అదేమిట్రా? ఎవడైనా తెల్లవాడి ఇల్లు సంపాదించక ఈ నీగ్రోగాడి యింట్లో ఉంటున్నావా? నీకేం కర్మపట్టిందిరా?' అని అడిగేడు.

'కర్మపట్టకేం? ఈదేశంలో మన ఆసియా వాసులకి తెల్లవాడి ఇల్లు అద్దెకి దొరకడం చాలా కష్టం. నువ్వీ దేశంలో ఇప్పుడే అడుగుపెట్టేవు కాబట్టి ముందుగానే ఒక హెచ్చరిక చేస్తున్నాను. నువ్వు నల్లగా ఉంటావు. అందుచేత ఈదేశంలో నిన్ను నీగ్రో కింద జమకడతారు ఎందుకేనా మంచిది. తెల్లవాళ్ళతో కాస్త మెలకువగా ఉండు. కొన్ని కొన్ని హోటళ్ళలోకి నిన్ను రానివ్వరు. వాళ్ళతో తగువు పెట్టుకోకు. కొందరు తెల్లవాళ్ళు నిన్ను హీనంగా చూస్తారు, పట్టించుకోకు. ఇదంతా మొదట్లో నీకు కొంచెం కష్టంగా ఉంటుంది. కొన్నాళ్ళకి అలవాటై పోతుందిలే.'

ఆరాత్రి ప్రసాద్‌కి చాలాసేపటివరకు నిద్రపట్టలేదు. ఎంతో కష్టం మీద తెల్లవారు జామున నిద్రపోయేడు. ఆ నిద్రలో అతనికో పీడకల వచ్చింది.

ఒక మైదానంలో మూడు గుంజలకి ప్రసాద్, రెడ్డి శాస్త్రి, కట్టబడి ఉన్నారు. ముగ్గురికీ చొక్కాలు లేవు. చిరిగి, పీలికలై, మాసిన పంచెలు కట్టుకున్నారు. ఎండలో వాళ్ళ నల్లని శరీరాలమీద చమట ధారగా కారుతోంది. వీళ్ళచుట్టూ కొన్ని వందలమంది అమెరికన్లు గోలచేస్తూ గెంతుతున్నారు. వాళ్ళందరూ తెల్లటి శుభ్రమైన పంచలు కట్టుకున్నారు. కొందరు విభూతులు నుదుటన రాసుకున్నారు. కొందరు పట్టెనామాలు పెట్టుకున్నారు. మరికొందరికి జానెడు పిలకలున్నాయి. అందరికి జంధ్యాలున్నాయి.

'కాల్చండి ఈ మాలవెధవల్ని' అని అరుస్తున్నారు అమెరికన్లందరూ.

'మేము మాలవాళ్ళం కాము' అన్నారు ఈ ముగ్గురూ.

'మరెవరు?'

'మేము ఉత్తమ కులస్థులం' అన్నారు ఈ ముగ్గురూ.

తెల్లవాళ్ళంతా గొల్లున నవ్వేరు.

'మీరు ఉత్తమ కులస్థులెలా అయేరు?'

'మేము ఉత్తమ కులంలో పుట్టేం కాబట్టి'.

తెల్లవాళ్ళు మళ్ళీ నవ్వేరు.

'మా దేశంలో పుట్టుకనిబట్టి కులాలులేవు—ఇక్కడ కులాలు మనిషి రంగుని బట్టి. నువ్వు తెల్ల జాతి వాడివైతే బ్రాహ్మడివి, నల్లజాతి వాడివైతే మాలవాడివి, కాబట్టి మీరంతా ఎవరూ?'

'మాలవాళ్ళు' అన్నారు అంతా ఏకకంఠంతో.

'కాబట్టి?'

"కాల్చండి వెధవల్ని" అన్నారు అంతా ఏక కంఠంతో.

"పూజారి ఏడీ?" అన్నారెవరో.

"వస్తున్నా వస్తున్నా! దారి తప్పుకోండి. మడి — మడి" అని అరుస్తూ ఒక పెద్ద పిలక పెట్టుకొన్న అమెరికన్ ఒకడు ఒక నీళ్ళబిందెని తలమీద పెట్టుకొని బిరబిర నడుచుకుంటూ వచ్చేడు. అతడి కుడిచేతిలో మామిడి కొమ్మలున్నాయి. ఆకొమ్మల్ని బిందెలోముంచి నీళ్ళ ముగ్గురిమీదా చల్లేడు ఏవో మంత్రాలు బిగ్గరగా చదువుతూ.

"ఇదేమిటి? ఈ నీళ్ళు కిరసనాయిలు కంపు కొడుతున్నాయి?" అని ఏడ్చేడు శాస్త్రి.

తెల్లవాళ్ళంతా గొల్లున నవ్వేరు.

"మాల వీనగులకి స్వర్గానికి ప్రవేశించడానికి మడినీళ్ళు కిరసనాయిలు కాకపోతే గంగాజలం పోస్తారనుకున్నావా మొద్దూ?" అన్నాడు పూజారి.

"ఆ! మంత్రజలం జల్లేసేను. ఇక మీపని కానివ్వండి" అన్నాడు పూజారి.

ఈ ముగ్గురికీ నిప్పంటించేరు. అక్కడున్న జనమంతా చప్పట్లు కొట్టేరు. మూడు గుంజల మీదినుంచి మూడు మంటలు రాకాసుల నెత్తురు నాకిన నాలుకలలాగు అంతరిక్షానికి ఎగబడ్డాయి. ●

మూడు రోజుల నుంచి అన్నంలేదు, బాబయ్యా! - అన్నాడు బిచ్చగాడు.

'నిన్నకూడా యిదేమాట చెప్పావు కదా!'

'ఆకలిబాధతో జ్ఞాపకశక్తి పోయింది, బాబయ్యా!'

బిచ్చగాని సమయస్ఫూర్తికి మెచ్చి పదిపైసలిచ్చాడతను.

'పదిపైసలు రోజులు పోయాయి - పావలా యిప్పించండి బాబయ్యా!'

అవధాన్లు, సుబ్బారావు రోడ్డు ప్రక్కగా నడుస్తున్నారు. సుబ్బారావు దారిలో ఎదురయిన ఒకతనిని చూపిస్తూ, "ఒరే! ఆయనెప్పుడు పైమడిగినా నిమిషాలు. పెకన్లతోసహా చెప్తాడేమిటి? అని అన్నాడు అవధాన్లు.

"ఆయన లెక్కల మేష్టరుగా పనిచేసి రిటైరయిపోయాడ్లే పాపం" అన్నాడు అవధాన్లు.

—బి. మధుసూదనరావు, పెందుర్తి

"మా బాబుకు అమూల్ స్ప్రే వాడుతున్నాం. మీ పాపకేం వాడుతున్నారు?" అంది రాణి, వాణితో.

"మా పాపకు పారిస్ యింటిమేట్ స్ప్రే వాడుతున్నాంలే!" అంది వాణి గర్వంగా.

◉

"ఉద్యోగం వచ్చిందిగా! యింకేం చేస్తావ్ బాబూ?" అంది బాబుతో ఆగాంతకన్న కూతుర్ని ఇకనైనా పెళ్ళిచేసుకుంటాడనే ఆశతో.

"ఉద్యోగం చేస్తా!" అన్నాడు బాబు తాపీగా.

—సురేష్‌పాల్, చిత్తూరు

"ఏం బాబు అడ్మిషన్ కోసం కాన్వెంటుకెళ్ళ గోడక్కొట్టిన బంతిలా తిరిగొచ్చావేం - ఇంటర్వ్యూ ఎలాగన్నాడా హెడ్మాస్టర్?" అడిగాడు వెంకట్రావ్.

"గుడ్‌ఫ్రైడే ఏవారం వస్తుంది?" అంటూ అడిగార్రా వాళ్ళు మా బాబును అడ్మిషన్ టెస్ట్‌లో—మీ స్కూలు వద్దూ మీరూ వద్దు అని వచ్చేశాను" అన్నాడు దిగాలుగ సుబ్బారావు.

మనిమనిషిని కొప్పడుతోందొక ఇల్లాలు: "రామరాను నీకు బద్ధకం ఎక్కువయిపోతోంది. ఒక్కపనికూడా తిన్నగా చెయ్యడంలేదు. నువ్వుమరీ బుద్ధిమాలిన దానివయిపోయావు. ఛఛ!"

పనిమనిషి చాలా నెమ్మదిగా సమాధానం చెప్పింది:

"ఛఛ లెందుకు! నువ్వుచెప్పింది నిజమే నమ్మా బుద్ధిలేనిదాన్ని కాబట్టే నీ ఇంట్లో పన్నెండేళ్ళ నుంచి పని చేస్తున్నాను."

## మల్లెలు! మల్లెలు!

మల్లెలు మల్లెలు! తెల్లని మల్లెలు!
కొల్లలు కొల్లలు! మల్లెలు మల్లెలు!
మంచికి ఆనవాలు! మమతకు సంకేతాలు!
మానవతకు నిలయాలు! మల్లెలు మల్లెలు!
పచ్చని పందిరి విచ్చిన పువ్వులు
ధరణికి వచ్చిన తారల మాలలు!

కాలికింద నలిగిపోయి
జాలి గీతాలు పాడే మల్లెలు
దారిద్ర్య రాక్షసి పదఘట్టనల
కృశించిన సామాన్యుల జీవితాలకు ప్రతీకలు!
గాలిలో ధూళిలో రాలిన మల్లెలు
అమ్మా నాన్న ప్రేమకు నోచుకోని అనాథల పోలికలు!

వెన్నెల్లో మల్లెలు
వేదనామయనిశ్శబ్ద గీతికలు
నీలమోహనుని రాక కోసం
వేల యుగాలుగా తపస్సు చేసే గోపికలు!

అనురాగం పరిమళాల
ఆనందం సుమాలు పూచిన
మల్లె పందిరిలాంటివి

అదృష్ట వంతుల జీవితాలు
పెనుతుపానులో కూలిపోయి
పూవులు మొగ్గలు రాలి పోయి
తీగలన్నీ తెగిపోయి చెల్లాచెదరైన పందిరిలాంటివి
దురదృష్టవంతుల జీవితాలు

* * *

వేసవికీ మల్లెలకీ అవినాభావ సంబంధమట
ఎంత బాగా ఎండలు కాస్తే అంత బాగా పూస్తాయట
పగలంతా ఎండలో వేగిపోయీ
వడగాలుల తూగిపోయీ
సాయంకాలం కాగానే
అందించును పూవుల కానుకలు అందరికీ
స్వార్థపూరిత జగత్తులో
త్యాగభరిత జీవితాలకు తార్కాణాలు!
మల్లెలు మల్లెలు! తెల్లని మల్లెలు!
కొల్లలు కొల్లలు! మల్లెలు మల్లెలు!

—మందరపు హైమవతి

# గళ్ళనుడికట్టు … బంగారు సరోజినీదేవి

ROSLYN, NEW YORK.

## ఆధారాలు

### అడ్డము

1. పావురాళ్ళకు ప్రభువు
5. రాచనగరిలో మ్రోగేది
7. కెంపు
9 పరాయివాడు కానివాడు
10. శ్రీరాముడు, పాండవులు ఇది చేశారు
13. రాణి కాదు. గ్రామ్యము
14. జ్ఞానము
16. వేసవిలో వీచేది
17. ఆటవస్తువు
19. తారుమారయిన వేణువు
20. తుది లేని పద్మము. పేరు
21. మా పతిదేవులు కలగా పులగమయ్యారు
23. పుష్కరిణిలో మూడు సార్లు వేస్తే పుణ్యము
24. మంగళగిరి దైవము
26. నీళ్ళల్లో చేసే వ్యాయామము
27. జనవరిలో సూర్యుడు రాశి ప్రవేశము

### నిలువు

1. అరచేతిలో ఉసిరికాయ
2. శ్రీమద్భాగవతము రచించిన మహానీయుడు
3. 9 అడ్డమునకు బహువచనము
4. కౌసల్యా నందనుడు
6. విశ్వామిత్రుడు ఒక ముముక్షువు
8. శ్రీ కృష్ణుడు
11. ప్రేమలో కూలబడి
12. ప్రవర్తన
15. పిచ్చి హృదయము
16. గారె
18. కొప్పు, కొందరు పూజార్లకు వుంటుంది.
19. స్త్రీలలో అధికురాలు, లక్ష్మీదేవి.
21. వర్షము
22. పుకారులో తిరగబడ్డ వాహనము
24. భూమిలోని నిధి
25. తిరుగబడిన ముసలి వయస్సు
26. పూర్వపు వ్రాసే పనికరము

(జవాబులు 30 పేజీలో)

## గళ్ళనుడికట్టు - 5



ఒరేయ్ రామూ, పది రూపాయల నోటు యిచ్చి, ఎనిమిది రూపాయల కూరలు తెమ్మంటే, యింకా ఎంత మిగులుతుందిరా? - అని నోటి లెక్కలలో తర్ఫీదు యివ్వబోయింది తల్లి.

'నాన్న యిచ్చి పంపితే, ఒకరూపాయి - నువ్వు యిచ్చి పంపితే ఏమీ మిగలదు'

—పి. లలిత, నెల్లూరు-2




# దేవుడిచ్చిన పనిమనుషులు

_బంగారు సరోజినీదేవి. ROSLYN, NY.

ఒక గ్రామములో ధనవంతుడొకడుండేవాడు. ధనమున్న సౌకర్యములకు లోటుండదు కదా! చుట్టూ తోట, మధ్య భవనము, కారు, నౌకర్లతో ఆనందంగా భార్య కొడుకులతో సుఖముగా నుండెడివాడు. కొడుకు పేరు సోము. మంచివాడు. తెలివైనవాడు. అందరితో స్నేహముగా నుండెడివాడు. తన ఆరవక్లాసులో, తన బెంచి మీదనే రాము అనే యింకొక బాలుడుండెడివాడు. రాము, సోము స్నేహితులిద్దరూ కలిసి సాయంత్రము బడి వదలగానే పాఠాలు చదువుకొని యిళ్ళకు వెళ్ళెడివారు. ఒకరోజు స్కూలు వదలగానే ఒక చెట్టుక్రింద కూర్చొని సరదాగా కబుర్లు చెప్పుకొంటున్నారు. అప్పుడు సోము, రాముతో, "రామూ! నిన్ను ఎన్నో రోజులుగా ఒక ప్రశ్న అడుగుదామనుకొంటున్నాను. అడగనా?" అన్నాడు. అందుకు రాము, "సందేహమెందుకు? తప్పకుండా అడుగు. జవాబు తెలుస్తే తప్పక చెబుతాను" అన్నాడు. "రామూ, ఏమీ లేదు. నీవు ఒక్క రోజైనా స్కూలుకు ఆలస్యంగా రావు. నీకెంతమంది నౌకర్లున్నారు? నాకేమో, నేను లేవగానే నౌకర్లు పళ్ళుతోముకోవడానికి సిద్ధము చేస్తారు. నీళ్ళతోడి, సబ్బు, తువ్వాలు రెడీగా వుంచుతారు. రెడీగా ఉన్న బట్టలు వేసుకుని వంటగదికి వెళ్ళేసరికి, వంటమనిషి టేబులు మీద టిఫిను సిద్ధం చేస్తాడు. టిఫిను కాగానే నౌకర్లు జోళ్ళు, మేజోళ్ళు తొడుగుతారు. పుస్తకాలు తీసుకొని కారు వరకూ వస్తారు. డ్రైవరు కారు తలుపు తీసి పట్టుకుని, నే నెక్కగానే, కారును స్కూలు దగ్గరకు తీసుకవచ్చి నన్ను దింపుతాడు. అయినా నేను తరచూ ఆలస్యంగా వస్తాను. నీ కర్మ విషయం చెప్పవా?" అన్నాడు. అప్పుడు రాము, "సోమూ! సావధానంగా విను. నాకు భగవంతుడిచ్చిన నౌకర్లున్నారు. నేను మనస్సులో అనుకోగానే వాళ్ళా పని చేసేస్తారు. నిద్ర లేవగానే భగవానునికి నమస్కరిస్తాను. ఆ చేతులు రెండూ దేవుడిచ్చిన నౌకర్లు. నూతి వద్దకు నడిచి వెళ్ళి, నీళ్ళు తోడుకుని స్నానము చేస్తాను. వంటింట్లోకి వెళ్ళి కంచంలో అన్నం పెట్టుకుని తిని నడిచి వస్తాను. అందుకని స్కూలుకు టైము ప్రకారం రాగలను. నా సేవకులు, కాళ్ళు, చేతులు, నోరు, కళ్ళు. వీరు నేను చెప్పినట్లు చేస్తారు" అన్నాడు. ఆ మాటలు విన్న సోము రేపటినుండి నా పనులు నేనే చేసుకుంటాను. నీ మాదిరిగానే వేళకు వస్తాను" అని కారెక్కి వెళ్ళిపోయాడు.


# Sari Emporium

A UNIQUE SARI AND FABRIC STORE

SERVING CENTRAL NEW JERESEY

KIND OF A STORE
YOU HAVE BEEN WAITING FOR
WHERE QUALITY COSTS LESS

$$$$$ SPECIAL SALES $$$$$

is going on
Save upto 40 %

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
(201) 283-4768

¶ Exit 131 off Garden State Parkway - Take left at the exit. Then Sharp left - Right at next light.

K.V.RAO.



## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions and provides answers elsewhere in this issue.
This month's subject is SILK. The very word, SILK conjures up enticing images of power, romance, legend and mystery. Silk was discovered accidentally around 2600 BC in China. This was the 4th natural fabric discovered after flax, wool and cotton. Alexander, the Great, was said to be the first person to have introduced silk into Europe, having brought the same from his victories in S.E.asia, including India in 4th century BC. Queen Victoria had a big wardrobe of silk clothes, and was the first person to use silk stockings.

1. What is sericulture ?
2. Do you know how silk was discovered ?
3. What is the "silk road or route" ?
4. Which countries produce silk now ? And who tops in production ?
5. In USA which states produce silk ?
6. How long does the worm (larva) take to produce the silk thread ?
7. How long a fibre, does each larva can produce ?
8. How many cocoons of silk fibre is needed to make a tie ?
9. Name some cultured silks.
10. Does silk shrink ?
11. What is Dupioni silk ?
12. What is raw silk ?
13. Can silk be mixed with other fibres to make mixed clothes ?
14. Silkworms eat mulberry leaves. Do they eat anything else ?
15. Compared to other fibres used for clothing, what is great about silk ?
16. Amongst all the fibres used for clothing, which is the strongest ?
17. Amongst all the fibres used for clothing, which is the thinnest ?
18. Is silk elastic ? Does it retain heat ?
19. Do silk garments last long ? How long ?
20. Do silk clothes have static ?

Answers on page no..............37




**Dama Venkaiah**
**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**
718/762-7173
718/961-3654

TAXES, INSURANCE AND PENSION SERVICES

SEMINARS on Taxes and Pension Matters in each area.

CALL FOR CONVENIENT LOCATIONS

**Northwestern Mutual Life®**
The Quiet Company.® Where actions speak louder than words.

If you have missed opening KEOGH PLAN for 1987, you still have time till APRIL 15 for deductions

ACT IMMEDIATELY.

In New Jersey call (201) 463-0876

# గెలుపు

– డి. సుజాతాదేవి, VIJAYAWADA, A.P.

ఇంకా తూరుపు తెల్లబడలేదు. ఆ రోజు త్వరగా మెలుకువ వచ్చింది వెంకటరత్నానికి. అసలు నిద్రపోయాడో, మెలుకువనే ఉన్నాడో, అవి కలలో, తన ఆలోచనలో తెలియడం లేదు.

అరచేతుల్లో ముఖం పెట్టుకుని చాలాసేపు కూర్చున్నాడు. లేచి లైటువేసి స్టాండుకు తగిలించి ఉన్న షర్టు జేబులోంచి మడతలుపెట్టి ఉన్న ఇన్లాండు కవరు తీసాడు. గదినిండా అడ్డదిడ్డంగా పడుకుని గాఢంగా నిద్రబోతున్నారందరూ–

ఎడాపెడా కాళ్ళు వేసుకుని, కొందరైతే వికృతంగా నోళ్ళు తెరుచుకొని, ఇక ఒంటి మీద గుడ్డలు సంగతి చెప్పనక్కరలేదు. 'ఛీ' అనుకుని ముఖం మరోవైపుకి తిప్పుకున్నాడు వెంకటరత్నం. అక్కడా అదే సీను. నెమ్మదిగా తప్పించుకువెళ్ళి తన పడకమీద కూర్చుని ఉత్తరం విప్పాడు. నిన్నటినుంచీ ఎన్నిసార్లు చదివాడో లెక్కలేదు. అయినా ఆ ఒంకర టింకర అక్షరాల్లో ఎంతో దగ్గరతనాన్ననుభవిస్తూ మళ్లా మళ్ళా చదివాడు. ఇటుకలు పేర్చినట్టు ఎన్నో విషయాలు చోటు చేసుకున్నాయా కాస్త కాగితం ముక్కలో.

మహారాజశ్రీ చిరంజీవులైన అన్నగార్కి మీ రామలింగం అనేక నమస్కారములతో వ్రాయునదేమనగా...అంటూ సాగిన ఆ ఉత్తరంలో ఎన్నో విషయాలు.

అమ్మ పిన్నమ్మను చూసి రాడానికి ఈరవల్లి ఎల్లి అక్కడే ఉండిపోయింది. వదినతో గాండ్ల బసయ్య మాదోస్తుగా ఉంటున్నాడు అందుకనీ అమ్మ ఇంట్లోంచెల్లిపోయిందని ఊళ్ళో దొంగనాయాళ్ళంటున్నారు... ఇలా ఒక్కోమాటా- ఒక్కోతూటా! ఒరే! నామాటిని ఇంటికొచ్చేయ్. ఎందుకొచ్చిన సంపాదనరా! మేమంతా కట్టపడి కాపరాలు గడుపుకోవట్లేదా? అని హితవు. 'ఆరోజు ఎళ్లెల్లు' అని దేశంకాని దేశం తోలిందీ అదే – అనుకున్నాడు వెంకటరత్నం. తలుపు దబదబ కొట్టిన చప్పుడు. "కాఫీ వేణుమా, కాఫీ వేణుమా!" అని హోటల్ కుర్రాడు అరుస్తున్నాడు. "వేణుం, వేణుం" అని తలుపు తీసాడు వెంకటరత్నం. అతను ముఖం కడుక్కుని వచ్చేసరికి కాఫీ సిద్ధంగా ఉంది. ఆ చల్లటి ఉదయపు గాలిలో అలా బాల్కనీలో నిలబడి వేడిగా కాఫీ తాగడమొక్కటే ఈ ఊళ్ళో అతనికి హాయిగా అనిపించేది. హోటల్ ప్రక్కనుంచీ ఓ ఎండిపోయిన కాలవ, మధ్యనెక్కడో ప్రవహించే ఓ పల్చని పాయ, కాలువకు అవతల ఒడ్డున దిట్టంగా రబ్బరు తోట మధ్యలో మెలికలు తిరిగిన కంకరరోడ్డుమీద బరువుగా కదుల్తున్న ఇసుక లారీలు, కనపడని పక్షులు తీసే రకరకాల రాగాలు, హోటలు ప్రక్కనుంచి కాలువ మీదకి ఒరిగిపోయిన చెట్లకొమ్మలనిండా ఊదారంగు పూలగుత్తులు, అతనిక్కడికొచ్చిన ఆరు నెలల్లో ప్రతి ఉదయమూ కొత్తగా అనిపించే ఆ దృశ్యం ఈ రోజు కంటికి ఆనడంలేదు, మనసుకి పట్టడం లేదు. అతని మనసంతా తన ఇంటి మీద, తన వాళ్ళమీద ఉంది.

తన గదీ, ఆ మంచమూ, అడుగులకు మడుగులొత్తే పార్వతీ, పిల్లలూ–వాళ్ళ మాటలు, అమ్మ, ప్రేమగా ముఖాన్ని తడిమే ఆమె చూపులూ, రామలింగం, సైకిలు మీద సినిమా ప్రయాణాలు, నాటకాలు, పాటలు ఒకటేమిటి ... ఎన్నో జ్ఞాపకాలు. ఇక్కడేముంది? ఇటుకలు, సున్నమూ, మన్నూ-మశానమూ. తెల్లారి లేస్తే వీళ్ళ అరవగోల, పళ్ళికిలింపు. ఏమిటో – మనసు విప్పి మాట్లాడటానికి ఒక్క మనిషి లేడు. అన్నింటికీ మూగవాడిలా సైగలు. కొన్నాళ్ళిలాగే ఉంటే తనకు మాటలువచ్చనే విషయమే మర్చిపోయే ప్రమాదం ఉంది. అసలిక్కడకు రాకుండానే ఉండాల్సింది. అందరూ ఒక్కచోట ఉండీ కలిగినంతవరకు కలోగంజో తాగి పడిఉండవచ్చు. తనెంత డబ్బు పంపితేమాత్రం పిల్లలూ, పార్వతి తను లేకుండ ఉండగలరా! రాకుండా ఉండాల్సింది. రామలింగం వ్రాసినట్లు వాళ్ళంతా ఆ ఊరిలో ఉండి బ్రతకట్లేదా! అసలిక్కడకు పంపించింది రామలింగం కదా! అనుకున్నాడు. అతని ఆలోచన వెనక్కి మళ్ళింది.

వెంకటరత్నానిది కృష్ణాజిల్లాలో ఓ పల్లెటూరు. తండ్రిపోయి నాలుగేళ్ళయింది. అన్నగారు ఇల్లరికం వెళ్లిపోయాడు. తమ్ముడు టెంతు పాసై ఖాళీగా ఉన్నాడు. తల్లి, భార్య, ముగ్గురు పిల్లలు. తండ్రి చేసిన ఇటుకల వ్యాపారమే తనూ చేస్తున్నాడు. రామలింగం ప్రోద్బలంతో ఏలూరు దగ్గర ఇటుక తీసి స్వంతంగా ఆము వేశాడు. ఉన్నదంతా అమ్మి అప్పులు తెచ్చి మదుపు పెట్టారు. అకాల వర్షం వచ్చి అంతా మట్టిపాలయింది. అక్కడితో ఆ కుటుంబానికి వెన్ను విరిగింది. అటు మునుపటి స్థాయిలో బ్రతకాలేక, ఇటు క్రొత్త జీవితానికి అలవాటు పడలేక సతమతమయ్యే సమయంలో ఈ అవకాశం. తమిళనాడులోని తిరువళ్ళూరులో పెద్ద హోటలు కట్టిస్తున్న ఓ ఆసామికి రాయి తీయించి పెట్టాలి అది నిజానికి రామలింగానికి వచ్చిన అవకాశం. కాని అతను, "ఇల్లూ, వాకిలి – ఈ జంజుకానా అంతా ఒదులుకుని వెళ్ళలేను. నువ్వెళ్ళు" అని వెంకటరత్నాన్ని ప్రోత్సహించాడు, సరేనని వచ్చాడు. తినడానికి, ఉండడానికి ఇచ్చి, వెయ్యి రూపాయలు నెలకిస్తున్నారు. నాలుగొందలు బ్యాంకులో వేసి ఆరువందలు ఇంటికి పంపిస్తున్నాడు. కాని పదిమంది పనివాళ్ళతో కలిసి ఆ గదిలో పడుకోవటం, వాళ్ళు పెట్టే తిండి; అబ్బా! ఆ చేపల కూర, మజ్జిగ పులుసు భరించలేకపోతున్నాడు. ఒట్టి సాంబారుతోనే ప్రతిపూట తింటుంటే కడుపులో ఖంగారు.

అన్నిటికన్నా భయంకరమైనది వాళ్లు మాట్లాడుకునేది అర్థం కాకపోవడం. వాళ్ళేదో చెప్పుకుని వికవిక లాడుకుంటారు. ఏదో లొడలొడా వాగడం తప్ప ఒక్క ముక్క తెలియదు. పనికి సంబంధించి చిన్న చిన్న మాటలు అవసరమైనంత వరకూ వాడుతున్నాడు గాని ఈ గడబిడ ఏమర్థమవుతుంది. పైగా తన గురించేదో చెప్పుకుంటున్నారని ఒక్కోసారి అనుమానం. వేలూ ఒక్కడే తననంటి పెట్టుకుని తిరుగుతాడు వాడి చూపుల్లో సానుభూతి కూడా ఒక్కోసారి భరించరానిదిగా ఉంటుంది. పనిలో ఉన్నంతసేపు బాగానే ఉంటుంది. ఒకరోజు వేలుతో కలిసి నాలుగు బజార్లు తిరిగి వచ్చాడు. అతడోచోట పాత పుస్తకాలు కొంటుంటే తనూ రెండు తెలుగు పుస్తకాలు కొన్నాడు. రూముకొచ్చి చదువుతుంటే ఓ హాస్య సన్నివేశానికి చచ్చే నవ్వు వచ్చింది. ఎంత ఆపుకుందామన్నా ఆగకుండా తోసుకొని వచ్చింది. అతనలా ఊగి ఊగి నవ్వుతుంటే అందరూ వింతగా పిచ్చివాణ్ణి చూసినట్లు చూశారు. వేలూ దగ్గరకొచ్చి ఏమిటని అడిగాడు. ఏం చెప్పాలో అర్థం కాక ఏడుపొచ్చింది వెంకటరత్నానికి. పుస్తకం చూపించి ఊరుకున్నాడు. ఎపుడేనా గొంతెత్తి నాటకం పద్యాలు పాడుకోవాలనుంటుంది. కుదరదు. మొన్నెపుడో అమ్మకు జ్వరం కాస్తోందని పార్వతి ఉత్తరం వ్రాయించింది. పెద్ద వయసు, జరిగితే! మనసంతా పాడైపోయింది. ఆ రోజు అన్నం తినలేక పోయాడు. అందరూ ఏమిటేమిటని అడిగారు. ఏం చెపుతాడు? తాపీ పనీ వాళ్ళలో ఒక్కడు తెలుగు తెలిసిన వాడున్నాడు. సాంబయ్యని నెల్లూరు జిల్లా నుంచొచ్చాడు. అతనేమిటో తప్పుకు తిరుగుతాడు. పైగా ఎపుడు చూసినా ఎర్రబడ్డ కళ్ళతో తూలుతున్నట్టుండే ఆ వాలకం అతనితో స్నేహంగా మాట్లాడనీయదు. ఇవన్నీ కలిసి అతన్నిక్కడ ఉండనీయటం లేదు. పైగా రామలింగం వ్రాసిన విషయాలు చదివాక అసలు మనసు నిలవడంలేదు. పార్వతి పిల్లల్ని పుట్టింటికి తీసుకెళ్ళినా ఉండలేక గోలచేసే అమ్మ, పిన్ని దగ్గరుండిపోడమేంటో! నిప్పులాంటి పార్వతి మీద నిందలేమిటో! ఈ పరిస్థితిలో పిల్లలెలా ఉన్నారో! తమ్ముడికి ఇటుక వ్యాపారం ఇష్టంలేదు. ఏదో మెకానిక్ షాపులో చేరి పని నేర్చుకుంటున్నాడు. ఆదేమయిందో! ఎన్నో ఆలోచనలు. ఏమైనా ఇంటికెళ్ళడమే మంచిది అనుకున్నాడు వెంకటరత్నం.

అందరూ లేచి స్నానాలు చేసి తయారయ్యేంతవరకు అలాగే ఆలోచిస్తూ నిలబడిపోయాడు వెంకటరత్నం. అందరితో పాటు వెళ్ళి టిఫిన్ తినలేదు. వేలూ మాత్రం రెండు మూడు సార్లు రమ్మని చేయి పట్టుకుని లాగాడు. ఆ రోజు పనిచేయిస్తూనే ఉన్నా పరధ్యానంగానే ఉన్నాడు. ఇటిక తీయించడం అయిపోయింది. తను లేకపోతే మరో మనిషి ఈ అజమాయిషీ చూసుకోవచ్చు, ఇంకో పనికి తానెటూ అడ్వాన్సు తీసుకోలేదు. కాబట్టి ఇపుడు వెళ్ళినా పరవాలేదు అనుకున్నాడు వెంకటరత్నం. ఎంత ఆలోచించినా రాబడి తప్ప ఏ విధమైన శాంతీ, సుఖమూ లేదు. అక్కడెలా ఉన్నారో! అని దిగులు, వయసులో ఒంటరితనమూ ఇవన్నీ కృంగదీస్తున్నాయి వెంకటరత్నాన్ని. ఎలాగో సాంబయ్య సాయంతో యజమానికి నచ్చచెప్పి ఇంటికి బయల్దేరాడు వెంకటరత్నం

హఠాత్తుగా వెంకటరత్నం రావడం ఇంటిల్లిపాదినీ ఆనందంలో ముంచింది. ఇంట్లో కొత్తకొత్త సామాను. పార్వతిలో ఓ వింత అందం, పిల్లల ముఖాల్లో క్రొత్త కళ. ఇవన్నీ చూసిన వెంకటరత్నానికీ ఆనందంగానే ఉంది. రెండు రోజులుండి తల్లిని తీసుకురావడానికి ఈరవల్లి వె

ళ్ళాడు. ఆ రెండురోజుల్లోను

బసయ్య రాకపోకలూ, అతిడికి తన ఇంట్లో ఏర్పడ్డ చనువూ గమనించాడు వెంకటరత్నం. అతడు తనకెంత అండగా ఉన్నదీ, ఆర్ద్ర స్వరంతో చెప్పింది పార్వతి. పైగా అతడు తన తమ్ముడికి ఐ. టి. ఐలో సీటు ఇప్పించడానికి పడరాని పాట్లు పడుతున్నాడట. అతని మంచితనం పట్ల కృతజ్ఞత పార్వతి గొంతులో వినిపిస్తున్నా 'వయసులో ఒంటరి తనం– ఈ కృతజ్ఞత ఎలా మారుతుందో!' అనిపించింది వెంకటరత్నానికి. ఏమైనా తల్లిని తీసుకురావాలి. తానిక్కడే ఉండాలి అనుకున్నాడు. కాని తల్లి రానంది. "బాబూ ! మొగుడి రాజ్యం తన రాజ్యం, కొడుకు రాజ్యం పరరాజ్యం. అది కోడలు సొంతం! నువ్వేమో పొట్ట చేతబట్టుకుని వెళ్ళిపోయావు. అదీ దాని పిల్లలు. నా లెక్కేమిటి. ఒక మాటా– మంతా! మంచా– చెడా! ఏ ముందక్కడ! ఇక్కడే పడి ఉంటాను. నువ్వు వూరు వెళ్ళాక నెల కింతని పంపించు" అందావిడ.

"నేవింక వెళ్ళనమ్మా నువ్వు వచ్చెయ్యి" అన్నాడు. "అదేంట్రా అంతదబ్బొస్తుంతే అట్టాగంటావు" అని అయోమయంగా కొడుకు ముఖంలోకి చూసిందావిడ.

ఇంకా ఏవో ఆ ఊరు గురించీ, గాలీ, వెలుతురూ, తిండి సౌకర్యం అడిగింది. ఆవిడకు తృప్తికరంగా సమాధానం చెప్పి ఆ రోజుకి ఉండి వచ్చాడు.

"నాన్నా! ఈ సారి నువ్వొచ్చినపుడు పట్టుపరికిణీ కుట్టించాలి" అంది నాలుగేళ్ళ కూతురు, కాళ్ళకున్న కొత్త మువ్వల పట్టాలు మ్రోగించి చూపిస్తూ. "పెద్దాడు వచ్చే ఏడు విజయవాడ హైస్కూల్లో చేరతాడంట. ఇప్పటినుంచీ సైకిలు కొనమని గోల–" ముసిముసి నవ్వులతో అంటోంది పార్వతి.

"అన్నయ్యా! నాకు ఐ. టి. ఐలో సీటు తప్పకుండా వస్తుందన్నాడు బసయ్య కాని ఓ వెయ్యి రూపాయలు ఖర్చవుద్ది చేరేనరికి. నువ్వెళ్ళంగానే ఆ డబ్బు పంపెట్టుచూడు." వాడి కళ్ళల్లో భవిష్యత్తు మీద బోలెడు ఆశ. "మీరు పంపే డబ్బంతా దిగమింగి కూర్చోదంలే. రెండొందలు చీటి కలుపుతున్నా, కొన్నాళపాటు అక్కడ పని కాపాడుకున్నారంటే పిల్లలు వృద్ధిలో కొస్తారు. నాకూ కాస్త వల్లపూసలోకి తెల్లపూస చేయించుకోవాలనుంటుంది కదా ?" అంది పార్వతి. ఆశ్చర్యంగా ఉంది, కోపంగా ఉంది, దిగులుగా ఉంది, బెంగగా ఉంది వెంకటరత్నానికి. 'ఏమిటి వీళ్ళంతా ! తానేమనుకున్నాడు. ఏమౌతోంది. తనను వదల్లేని బెంగ, తనకు దూరంగా ఉండలేని విచారం వీళ్ళకెవరికీ లేదా ! తాను తిరిగి తమిళనాడు వెళ్ళకపోతే ఏం చేస్తారు'– అనుకున్నాడు.

వాళ్ళేం చేస్తారు ? ఏం చెయ్యరు.

తల్లికి పాలో పళ్ళో కొనుక్కోడానికి తానేమీ ఇవ్వలేదు.

తమ్ముడు ఐ. టి. ఐ. ఆశ వదులుకుని దుక్కిటెద్దులా పనిలో పడతాడు.

పార్వతి వల్లపూసలోకి తెల్లపూస ఉండదు.

పిల్లల జీవితంలో ఏ ఆశా, ఏ మెరుపూ, ఏ అందం ఉండదు. అంతే !

మర్నాడే బట్టలు సర్దుకుంటున్న వెంకటరత్నాన్ని ఆశ్చర్యంగా చూసింది పార్వతి – "అదేమిటి పదిరోజులైనా ఉండరా !"

జన్మ జన్మల విరహం పార్వతి గొంతులో జీరగా ధ్వనించింది.

"కొత్త పని కుదిరేట్టుగా ఉంది వెళ్తాను" అన్నాడు పొడిగా. చెప్పలేని శూన్యం పార్వతి గుండెనిండా ఆక్రమించింది. భావరహితంగా అతనివైపు చూసింది. పార్వతి చూపుల్లోని శూన్యం వెంకటరత్నం గుండెలోని వెలితిని పూడ్చింది. ఓదార్పుగా ఆమె భుజం మీద చేయి వేశాడు వెంకటరత్నం. (7 – 2 – 1986 ఆంధ్రజ్యోతి వారపత్రికలో ప్రచురితం)

డి. సుజాతాదేవిగారి కథల్లోని వాస్తవికత సమాజానికి జిరాక్సు కాపీలాంటి దన్నారు ఆర్. ఎస్. సుదర్శనంగారు. ప్రాణమున్న కథలన్నారు శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మగారు. సుజాతాదేవిగారు తె.క.స నిర్వహిస్తున్న ఉగాది కథల పోటీకి న్యాయనిర్ణేతలుగా వుంటూ మన సమితి పరోక్షంగా పరిచితులు. ప్రస్తుతం విజయవాడలో వుంటున్నారు. ఈ కథ "గెలుపు" కథల సంపుటి నుండి కృతజ్ఞతలతో

— కె. ర.


*With the best compliments of*

# Bank of India

(A Government of India Undertaking)

We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

- **Checking and Savings Accounts (at New York Branch)**
- **Certificates of Deposit including Euro dollar deposits**
- **Remittance Facilities**
- **Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.**

**It is the quality of service that makes the difference.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326

# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262
Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Sto·es, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

Century 21

REALTOR® MLS

**ANN CAIAZZO REALTY, INC.**
623 Georges Road
North Brunswick, New Jersey 08902
Business (201) 246-2220
Residence (201) 297-7422

FOR YOUR EVERY REAL ESTATE NEED

o Buying a home
o Selling a home
o Commercial and Investment propert
o Relocation assistance

**MURALI B. MANIKONDA**
Sales Associate

*Each Office is Independently Owned and Operated*

# Krishna M. Vempaty

ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including Discrimination, Real Estate, Wills, Estates Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS (PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

# LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

SPECIALIZING IN DIABETES

*** New Patients always Welcomed

*** Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

(201) 821-0873

Located at:
1950 Highway 27
North Brunswick, NJ

CALL FOR HOURS AND APPOINTMENT

WEEKEND AND EVENING HOURS AVAILABLE

# యుగపురుషుడు... నవ్యాంధ్ర నిర్మాత... వీరేశలింగం!

- ఇందిర, SUFFERN, NJ

**జననం: 16 ఏప్రెల్, 1848 ... మరణం: 27 మే, 1919 .. 140 వ జన్మదిన విశేషంగా:**

"వీరేశలింగం గారి గురించి వినని ఆంధ్రులుండరు" అని అనడం అతిశయోక్తి కాదు. ఆయన జీవితకాలంలో ఏవో కొన్ని వితంతు వివాహాలు జరిపించారని తప్పిస్తే, ఆయనను "యుగపురుషుడ"ని, "నవ్యాంధ్ర నిర్మాత" అని ఎందుకంటారో చాలామందికి తెలియదు.

వీరేశలింగంగారు సంఘ సంస్కరణాలలో, సాహిత్యంలో స్థాపించిన ప్రమాణాలే నేటి మన నవ్యాంధ్ర భవనానికి పునాదులైనాయి!

మతంలో, సాంఘిక జీవనంలో, విద్యారంగంలో, సాహిత్యంలో యింకా ఎన్నో రంగాల్లో ఆనాటి వారి ప్రభావం.... నేటి మన తరం మీదనే కాకుండా, భావి తరాల మీద కూడా వ్యాపించేటంత శక్తియుతంగా.. వీరేశలింగం - యుగపురుషులైనారు!

వీరేశలింగం గారు గొప్ప సాహిత్యవేత్త. తెలుగులో మొదటి వచన గ్రంథం "రాజశేఖర చరిత్ర", మొదటి "స్వీయచరిత్ర" వీరు రచించి ఆంధ్ర సాహితీలోకంలో క్రొత్త దారులు వేశారు. సుమారు వేయి పేజీల ఒరిజినల్ స్వీయచరిత్ర చదువలేకున్నా, రాజమండ్రి హితకారిణీ సమాజం వారు ప్రచురించిన 250 పేజీల సంక్షిప్త ప్రతి అయినా సరే తెలుగువారంతా తప్పక చదివి గర్వించ తగ్గది మహనీయుని ఆదర్శప్రాయమైన చరిత్ర. ఆనాడు వారు ప్రారంభించిన ఎన్నో నూతన రచనారీతులు నేటికి కూడా విరివిగా వాడుకలో ఉన్నాయి.

స్త్రీ విద్యావసరం గురించి వీరేశలింగంగారు తరుచుగా ఉపన్యాసాలు యిస్తూ, అందరినీ స్త్రీల అభివృద్ధికి పాటు పడటానికి అన్నివిధాలా ప్రోత్సహిస్తూ వుండేవారు. వీరితో పాటుగా కొందరు ఆంధ్రదేశములో ఆడపిల్లలకు పాఠశాలలు,- మొదట ధవళేశ్వరంలోనూ, రాజమండ్రిలోనూ ప్రారంభించారు. ఇవన్నీ మాధ్యమిక పాఠశాలలు మాత్రమే.

చాలామంది ఉత్సాహవంతులైన స్త్రీలు బాల్యంలో స్కూళ్ళకి వెళ్ళగలిగినా, పెద్దల ప్రోత్సాహము లేక యుక్తవయస్సు వచ్చేసరికి పై చదువులకు స్వస్తి చెప్పాల్సివచ్చేది. ఘోషా పాటించే వారికోసం జనానా తరగతులు వేరే నడిపి వీరేశలింగం గారే వారికి స్వయంగా విద్య నేర్పేవారు.

తెలుగుదేశంలోనే మొత్తం ఉన్నత చదువులు చదివిన స్త్రీలు చాలా కొద్దిమంది ఉండేవారు. ఉపాధ్యాయినుల కొరత చాలా వుండేది. వీరేశలింగం గారు తమ విద్యార్థినులను కొద్దిమందిని టీచర్ ట్రైనింగుకు పంపడమే గాక, స్త్రీలందరకూ ఉన్నత విద్యావకాశాలు కల్పించడానికి - పిఠాపురం రాజా వారు ఉదారంగా చేసిన ధన సహాయంతో, - రాజమండ్రి ఇన్నీసుపేటలో 1911వ సంవత్సరంలో ఉన్నత పాఠశాల నిర్మించారు. ఆంధ్రదేశంలో కో-ఎడ్యుకేషన్ ఆ స్కూల్లోనే మొదలయింది.

ఆ రోజుల్లో క్రిస్టియను స్కూళ్ళల్లో కూడా మతం పుచ్చుకోని పంచములకు ప్రవేశముండేది కాదు. అటువంటి కాలంలో ఈ ఉన్నత పాఠశాల పంచములకు ప్రవేశం కల్పించడమే కాకుండా, ఉచిత విద్యావకాశాలు కూడా కల్పించింది.

స్త్రీల అభివృద్ధి కొరకు వివేకవర్ధనీ, చింతామణి మొదలగు పత్రికలలో అనేక వ్యాసములు ప్రచురించారు. స్త్రీల కోసమని ప్రత్యేక పత్రికలు, పుస్తకములు కూడా ప్రచురించారు.

వితంతు శరణాలయాలు, వితంతు వివాహ సమాజములు స్థాపించి, అనేక వితంతు వివాహాలు జరిపించారు. ఇలాగే ఎన్నోరంగాల్లో వీరేశలింగంగారి ప్రభావం వల్ల ఆంధ్రదేశం ముందంజ వేసి, దక్షిణ భారతంలో తలమానికం అయింది.

"అయ్యో తల్లి! ఇప్పటి వరకూ బాగానే వున్నావు కదటే! ఇంతలో ఏం కొంప మునిగిపోయిందే తల్లీ! బైటకయినా వెళ్ళలేదు దిష్టి తగిలేందుకు. అన్నట్లు ఇందాక విజయ వచ్చినట్లుంది కదూ! దాని కళ్ళు ఎప్పుడూ నీ మీదనే వుంటాయి. నరుడి కంటపడితే నల్లరాయి బద్దలవుతుందం టారు. వుండు. ముందు మిరపకాయలు.

(ముగింపు పేజీలో)

గబుక్కున అందెలు తీసేసింది క్రిందికొంగి. లోపల హడావిడిలో వాటి సంగతి మర్చిపోయారు.

ఇద్దరూ కూర్చున్నారు.

'ఆ కాఫీ తాగండి.'

భారతి, కమల సందేహించారు.

రావణాసురుడు సందేహించలేదు.

'తొందరగా కానివ్వండి' అన్నాడు కటువుగా.

హాల్లోనే ఓ మూలగా బల్ల, దాని మీద చక్కగా మెరుస్తున్న వీణ ఉన్నాయి.

అతను కమలకేసి, వీణకేసి చూశాడు.

కమల భారతికేసి, భారతి కమలకేసి చూశారు.

'వీణ వాయించు'.

కమల లేచింది.

వాయించ వలసిందేమిటో అతనే చెప్పాడు.

కమల వాయించింది.

'సంగీతం వెలగ బెట్టావులేయ్' అనుకుంది భారతి.

'అలా బయటి కెళ్ళిరావాలి. మీ నాన్నగార్తో చెప్పు' అన్నాడు రావణుడు. 'మీరూ రావాలి' అన్నాడు భారతితో.

'రానక్కరలేదు' అనుకుంది భారతి అలాగని పునరుద్ఘాటించుకుంది.

కమల లోపలికి వెళ్ళింది. లోపలికి వెళ్తున్న కమలని చూచి, కమల వీపుని చూచి, 'పాత పద్ధతి' అన్నాడు రావణాసురుడు. భారతి తల వంచుకుని ముక్కుపుటా లెగరేసింది కోపంగా.

కమల గదిలోకి వచ్చింది. కమల ఫాదర్ కూడా వచ్చారు.

రామారావు లేచాడు. భారతి లేచింది.

'బజారు కెళ్ళొస్తాం' అన్నాడు రావణాసురుడు.

'బాగుండదు' అనలేకపోయారు కమల నాన్నగారు. ఆయన ఎత్తు ఐదడుగుల ఆరంగుళాలు. ఆయన బరువు నూటఇరవై ఒకటి!

ముందు అతను, వెనుక కమల, ఆ వెనుక భారతి బయటకెళ్ళారు.

'ఆడపిల్ల లిద్దర్నీ పరాయి మగాడితో పంపడమా!' అంది కమల నాయనమ్మ.

"అవును! పంపడమా?" అంది కమల అమ్మ.

"అవును! పంపడమే!" అన్నారు కమల నాన్నగారు

"పిల్లిలా మాట్లాడవేందా నువ్వు?" గదిమింది కమల నాయనమ్మ.

"అవునండీ మాట్లాడరేం?" రెట్టించింది కమల అమ్మ

కమల నాన్నగారు మాట్లాడలేదు.

అతనొచ్చిన టాక్సీలో వెళ్తున్నారు భారతి, కమల, అతను. వెనుకసీట్లో అతను-నగం పైగా అతను. ఆ ప్రక్కన కమల-కమల బరువు తొంభై పౌన్లు-కమల ప్రక్కన తొంభై రెండు పౌన్లు భారతి.

అలా కూర్చునే ఏర్పాటు అతనే చేశాడు. భారతి కిష్టంలేదు. ఇష్టం లేనేలేదు.

'....నేను ఎమ్మే పాసయ్యాను. ఆ తర్వాత ఎన్మిదేళ్ళుగా మిలిటరీలో వుంటున్నాను నేను క్యాప్టన్ని. నాకు ఆడవాళ్లు ఆడవాళ్ళుగా వుంటేనే యిష్టం. ఇల్లూ, వాకిలీ చక్కగా ఉంచుతూ, జీవితం ప్రశాంతంగా సాగేట్టు చెయ్యడం, పిల్లల్ని చక్కగా పెంచడం ఆడవాళ్ళ పని అని నా నమ్మకం.'

('అలాగనే అంటాడు హిట్లరు' అనుకొంది భారతి).

'ఇప్పుడు నేను బెంగుళూరులో వుంటున్నాను. నాకు ప్రొద్దునే లేవగానే బెడ్ కాఫీ తాగడం, ఎనిమిదింటికి బ్రేక్‌ఫాస్ట్, ఒంటిగంటకు లంచ్ అలవాటు. సాయంత్రం క్లబ్‌కి వెళ్ళి రాత్రి తొమ్మిది, పదిగంటల కొస్తుంటాను. నేనింటి కొచ్చేసరికి ఆడవాళ్లు నిద్రపోతూ, ఆవలిస్తూ కూర్చుంటే నాకు చిరాకు....ఇక్కడ ఆపు....'అన్నాడు హిట్లరు.

టాక్సీ ఆగింది. జల్‌జల్‌రామ్ గోల్డుషాపు ముందు ముగ్గురూ దిగారు.

ఓ ఉంగరం కొన్నాడు హిట్లరు. చాలా అందంగా వుంది.

"మంచి సెలక్షనే!" అనుకుంది భారతి.

ఓ క్షణం తీరికదొరగ్గానే, "కమలా నేనింక ఈ మనిషిని భరించలేను. నాకు కడుపుడికిపోతోంది. - ఆ దర్పం ఆ పొగరుచూస్తే!.... మరీ అలా మీద వాలిపోతాడేం టాక్సీలో. న మీదకి వాలన్నా కూర్చోవే నువ్వు" అంది.

గోల్డు షాపులోంచి బట్టల షాపుకెళ్ళారు. నూరు రూపాయలు పెట్టి ఓ చీరకొన్నాడు హిట్లరు. చాలా బాగుందని ఒప్పుకుంది భారతి. అక్కడ్నించి జనరల్ స్టోర్సుకెళ్ళి వెడ్డింగ్ కార్డులు కొన్నారు.

కొని ఆగారు. ఆగి టాక్సీ ఎక్కారు.

# పదహారుగురు రాజులు

ఏడిస్తే మాత్రం పోయే ప్రాణం నిలబడుతుందా! ఏడుపు వల్ల మరణించినవారు తిరిగి వస్తారా?

"మరుత్తుడు అనే మహారాజు హిమాచల ప్రాంతంలో ఎన్నో యజ్ఞ యాగాలు చేశాడు. బృహస్పతి మీది ఈర్ష్యతో, అసూయతో సంవర్తుడనే మహర్షి భూలోకానికి వచ్చి ఉపద్రష్టయై ఆ మహారాజు చేత యజ్ఞాలు చేయించాడు. ఆ మహారాజు మరణించకుండా వున్నాడా!

సుహోత్రుడనే రాజు కురుజాంగలంలో ఎన్నో యాగాలు చేశాడు. అశ్వమేధం కూడా చేశాడు. పూజలతో వ్రతాలతో దేవతలను సంతృప్తిపరిచాడు. ఏటేటా పర్జన్యుడు అతనికి నిండుగా పసిడివాన కురిపించేవాడు. ఆ వానలో బంగారు పీతలూ, చేపలూ, తాబేళ్ళూ, మొసళ్ళూ కూడా పడేవి. ఆ సొమ్ము అంతటినీ రాజుగారు యాచకులకు పంచిపెట్టేవాడు. అయితే అతడు మృత్యువును తప్పించుకోగలిగాడా?

"అంగరాజుండేవాడు. మణిమయ భూషణాలతో అలంకరించిన ఏనుగులూ, గుర్రాలూ, గోవులూ, కన్యలూ దానం చేసేవాడు. అంతమాత్రాన అతను శాశ్వతంగా వుండగలిగాడా?!

ఏడు దీవుల్లోనూ తన రథాన్ని తిప్పాడు శిబి చక్రవర్తి. శత్రువంటే ఏమిటో ఎరగడు. ప్రజలను నొప్పించకుండా వైభవమార్జించుకున్నాడా పుణ్యాత్ముడు. అందుకు మెచ్చుకుని పరమేశ్వరుడు ఆయనకు అక్షయ సంపద ఇచ్చాడు. ఆ ధనంతో గంగాతీరంలో ఎన్నో అశ్వమేధ యాగాలు చేశాడు ఆయన. వర్షపు చినుకులూ, నక్షత్రాలూ అయినా లెక్కపెట్టవచ్చునేమో గాని, అతను దానం చేసిన గోవుల్ని మాత్రం లెక్కపెట్టలేము! ఏడీ! ఆయనున్నాడా మరి?

"శ్రీరామ కథ అందరికీ తెలుసు. అశ్వమేధాది యాగాలు ఎన్నో చేసి ప్రజలను కన్న బిడ్డల్లా చూసుకున్నాడు. "రామ రాజ్యం" అనే పేరైతే శాశ్వతమైందిగాని, ఆయన చిరంజీవి అయ్యాడా?

ఆకాశగంగను భూమికి తెచ్చాడు భగీరథుడు. అతడు అశ్వమేధాది యాగాలు చేసేటప్పుడు వేలకొలదీ రథాల్లో చక్కనైన కన్యలను వుంచేవాడు. ఒక్కో రథానికి నూరేసి ఏనుగులు! ఒక్కో ఏనుగుకు వెయ్యేసి గుర్రాలు! అలాగే ఆవులు! అన్నీ కలిపి బ్రాహ్మణులకు దానం చేసేవాడు. ఆయన కాలాన్ని తప్పించుకో గలిగాడా!

దిలీప మహారాజు గంధర్వ అప్సరో గణాల సేవలందుకున్నాడు. మహర్షుల దీవెనలూ పొగడ్తలూ పుష్కలంగా పొందాడు. దానాలతో విప్రులను సంతృప్తి పరిచాడు. అశ్వమేథాలతో ఇంద్రుణ్ణి మెప్పించాడు. ఏడీ యిప్పుడా మహారాజు?!

పుట్టింది మొదలు ఇంద్రుడి చేతి నెయ్యీ, పాలూ తాగి ఆయన చేతుల్లోనే పన్నెండు రోజులు పెరిగి పన్నెండో ఏటనే రాజయ్యాడు మాంధాతుడు. రవి అస్తమించని రాజ్యాన్ని పాలించాడు. ఏడీ ఆ మహా పురుషుడు!?

దేవదానవ యుద్ధాల్లో పాల్గొని రాక్షసుల్ని జయించి అనేక యాగాలు చేసి, వర్ణాశ్రమాలు ఏర్పరిచిన శుక్రాచార్యుడి అల్లుడు యయాతి మహారాజు మరణించకుండా వున్నాడా?

ఎందరో శత్రురాజులు ఒక్కసారిగా దాడిచేస్తే ఎవరినో మళ్ళీ వాళ్ళు శరణువేడితే కరుణించాడు అంబరీషుడు. సార్వభౌముడై ఎన్నో పుణ్య క్రతువులు చేశాడు. ఆ పరమభక్తుడు మృత్యువును తప్పించుకోగలిగాడా?

"శశిబిందుడనే రాజుండేవాడు. లక్షమంది భార్యలతనికి. ఒక్కో భార్యకు వెయ్యిమంది కొడుకులు. వాళ్ళంతా అశ్వమేధ యాగాలు చేశారు. అంత మంది చేత సేవింపబడుతూ బ్రతికిన ఆ శశిబిందుడిప్పుడున్నాడా?!

అగ్నినారాధించి, బ్రహ్మచర్యం, వేద జ్ఞానం, అహింస, సత్యావ్రతదానం మొదలైన సుగుణాలు వరాలుగా పొందాడు గయుడు. ముప్పై ఆరు యోజనాల పొడుగూ వెడల్పూగల మణిమయమైన అరుగుమీద క్రతువు చేసి, దాన్ని బ్రాహ్మణులకు దానం చేశాడు. అతని పేర ప్రసిద్ధమయ్యాయి గయా, అందులో వున్న వటవృక్షమూను! మరి అతనేడి?

"ఇరవై వేలమంది వంటవాళ్ళు ప్రతినిత్యం అతిథులకూ, అభ్యాగతులకూ అన్నాలు వండిపెడుతూ వుండేవారు రంతిదేవుని ఇంట్లో. యాగాల్లో ఉత్తమగతి కలగాలని తలచి పశువులు వాటంతట అవే ఆయన దగ్గరకు వస్తూ వుండేవి. వాటిని వేల్చి దేవతలను తృప్తి పరిచేవాడు. సత్రయాగం కూడా చేశాడు. చివరికి పాపం పరలోకం చేరాడు!

సర్వదమనుడని భరతుడు పేరు పొందాడు. గంగా, కాళిందీ, సరస్వతీ నదుల తీరాల్లో అశ్వమేధం, రాజసూయాది యాగాలు చేశాడు. అతని పేర భరత ఖండం వెలిసింది. అవునా! మరి అతడేడి?

మిట్టపల్లాల వల్ల తన రథం సరిగ్గా సాగడంలేదని భూమిని సరిచేశాడు పృథు చక్రవర్తి. అందుకే ఈ భూమికి 'పృథివి' అని పేరు వచ్చింది. గో రూపం ధరించిన భూమి నుండి అనేక ఓషధులు పితికించాడు. అనేక యజ్ఞాలు చేసి భూమినంతటినీ విప్రులకు దానం చేశాడు. అతని యశం నిలిచింది కాని ఆయన మిగిలాడా?

కార్తవీర్యార్జునుణ్ణి జయించాడు పరశురాముడు. ఇరవై ఒక్కసారి క్షత్రియులందర్నీ చంపాడు. భూమినంతటినీ ఏలి, చివరకు కశ్యపుడికి దానంచేశాడు. అందుకే భూమి 'కాశ్యపి' అయింది. ఆ మహాత్ముడు కూడా కాలాన్ని కాదనలేకపోయాడు. కనుక మృత్యువనేది ఎవరికైనా తప్పదు. దానికోసం విచారించడం అవివేకం. పుట్టుట యెంత సహజమో గిట్టటమూ అంతే సహజమని అర్థం చేసుకో" అని నారద మహర్షి ఈ పదహారు రాజుల చరితం సృంజయ మహారాజుకు వివరించాడు.

నారద మహాముని చెప్పిన ఈ కథలు విన్నాక సృంజయుడికి పుత్రశోకం అంతా నశించిపోయింది.

ఈ పదహారు రాజుల కథలూ విన్న వాళ్ళకి ఐశ్వర్యమూ, ఆయువూ కూడా కలుగుతాయని భారతంలో వుంది.

— ప్రయాగ రామకృష్ణ

"... నాకు ఆడంబరాలు గిట్టవు. సింపుల్‌గా వుంటే చాలా యిష్టం. నేను ఎమ్మే చదివేటప్పుడు మా క్లాసులో మోహిననే అమ్మాయుండేది. చాలా అందంగా వుండేది. మీ పిన్నికన్నాకూడా అందంగా వుండేది."

(భారతికి ఒళ్లుమండింది.)

"అయితే ఎంతో గర్వంగా, ఫాషనబుల్‌గా వుండేది. నాకు ప్రపోజ్ చేసింది. కాని ఐటర్న్డ్‌డౌన్ హర్ ఆఫర్...."

హిట్లరు మాట్లాడ్డం జరుగుతూనే వుంది. టాక్సీ వెళ్తూనే వుంది; ప్రతినిమిషం భారతి కోపం పెరుగుతూనే వుంది. ఆమె మాట్లాడలేక పోతూనే వుంది.

కమల స్తబ్దుగానే వుంది. ఆమె కనుబొమలు ముడివడ్డాయా అని అనిపించింది భారతికి.

హిట్లరో నిమిషం ఆగాడు .... కమల యిల్లు దగ్గర కొస్తోంది.

'ఇంకా పెళ్ళికి ఒప్పుకోడం జరగలేదు. ఏమీకాలేదు. ఏమిటీ చనువు ? ఎమిటీ అధారిటీ !' అనుకుంది భారతి.

'కమలా !' అన్నాడు హిట్లరు.

ఉలిక్కిపడింది భారతి.

'ఈ హిట్లరుతో కమల ఎలా వేగ్గలదు ?' అనుకుంది భారతి.

'క....మ....లా....' అన్నాడు

కమల తలెత్తింది.

హిట్లరు అన్నారు – 'నీతో పెళ్ళికి ఒప్పుకుంటున్నాను.'

భారతి ఊపిరి బిగపట్టింది.

హిట్లరు ఉంగరం తీశాడు.

'మీతో పెళ్ళికి నేను ఒప్పుకోటం లేదు' అంది కమల. అలాగని కమలే అంది!

హిట్లరు తెల్లబోయాడు.

భారతి తెల్లబోయింది.

కమల తెల్లబోలేదు.

"....మీతో పెళ్ళికి నేను ఒప్పుకోటంలేదు. మీరొక సర్వెంటునో, ఓ భోగందాన్నో కట్టుకుంటే, డబ్బుకోసం మీ రాడమన్నట్టు ఆడి పడుంటుంది. అందుకు నే తగినదాన్ని కాదు" అంది కమల.

హిట్లరు మరింత తెల్లబోయాడు.

భారతి పాలిపోయింది.

కమల దామనఛాయగానే వుంది.

'టాక్సీ ! ఆపు !' అంది కమల.

'మీరివ్వాల్సిన డబ్బు ఇచ్చి టాక్సీ దిగండి. మేం ఇంటికిపోతాం' అంది కమల.

హిట్లరు తేరుకుంటున్నాడు భారతి కూడా తేరుకుంటోంది.

'కానీ కమలా ..ఐయామ్ సారీ !' అన్నాడు హిట్లర్.

'అండ్ ఐయామ్ సారీ టూ; ప్లీజ్ గెటౌట్' అంది కమల.

హిట్లరు మరి మాట్లాడలేదు. దిగిపోయాడు. చీరపొట్లం, వెడ్డింగ్ కార్డ్సు అందించింది కమల. అందుకున్నాడు రామారావు.

టాక్సీ కదిలింది. రామారావు కదల్లేదు.

'కమలా....నాకు చాలా గర్వంగా ఉంది. నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. బాగా చేశావు. పొగరు....ఎంత పొగరు! ఆడాళ్లంటే ఎంత అలుసు!' అంది భారతి. కమలను ముద్దుపెట్టుకుంది కమల మాట్లాడలేదు.

'యూ ఆర్ ఎ మార్వెల్. ఆర్ యూ నాట్ కమలా' అంది భారతి.

'ఐయామే హ్యూమన్ బీయింగ్.... థాంక్స్ టు రామారావ్' అంది కమల.

టాక్సీ వెళ్తూనే వుంది.

'ఏమయ్యారో పిల్లలు అంది కమల నాయనమ్మ.

'అవును ఏమయ్యారో!' అంది కమల అమ్మ.

'ఏమౌతారా!' అనుకున్నారు కమల నాన్నగారు.

కమల, భారతి టాక్సీ దిగారు....

'దేవాంతకురాలివే!' అంది కమల నాయనమ్మ.

'గడుగ్గాయివి కదే!' అంది కమల అమ్మ.

'ఎంత ధైర్యమే! అన్నారు కమల నాన్నగారు. ఆయన బరువు.... లెంపలేసుకుంది భారతి.

కమల స్తబ్దుగా వుంది. ●

ఉప్పు దిగతుడిచి పారేసి. పాలు ఇస్తాను" అంటూ హడావిడిగా, కంగారుగా లోపలకు వెళ్ళింది రాధ తల్లి.

"చాలా రోజులకు ఏదీ కాని వేళ, చాలా సేపు చన్నీళ్ళతో తలంటుపోసుకున్న కారణంగా ఒళ్ళు అలసి, నలపరం వచ్చిందమ్మా! దిష్టికాదు." అని చెప్పటానికి బదులుగా బుద్ధిగా మిరపకాయలు-ఉప్పు దిష్టి తీయించుకుంది రాధ.

"దిష్టి"ని ఒకరి విషయంలో మూఢ నమ్మకంగా కొట్టిపారేయగలిగి, తన దాకా వచ్చే సరికి కొట్టిపారేయలేని బలహీనతతో రాధ-దిష్టి తీయించుకుంటుంటే– పైడితల్లి నవ్వుతోంది అదోలా!

—ఎ. రంగ

శ్రీ సీయస్సీ మురళీగారు 25 సంవత్సరములుగా కథారచయితగా, గేయరచయితగా తెలుగు సాహితీ లోకానికి చిరపరిచితులు. మన మధ్య తిష్టవేస్తుతూ, ఎదుగూ బొదుగూ లేక, భవిష్యత్తులో స్వర్గ కలలు కనే పాత్రలంటే ఆయన కెంతో ఇష్టం. ఆయనవన్ని సజీవ పాత్రలే. హిట్లరు పెళ్ళి కాదు కాక నమూనా మనుషులో మన తె.క.స. యావన్మంది సభ్యులు. కాలిఫోర్నియాలోని [illegible] లో [illegible] పిల్లలతో కలిసి వుంటున్నారు.. — కె.వ.


# MADRAS SARi CENTER INC.

35-62 73rd Street, Jackson Hts., NY 11372
TELEPHONE: (718) 565-1202

By

**PADMINI KRISHNAMURTHY**

*Stockist in:*

- Kanchipuram & Dharmavaram Sarees
- Beautiful Japanese Polyester Sarees
- Corals, Jade, Pearls, Crystals etc.
- 24K Gold Coins, Bars, Bangles & Chains
- 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)

## WORD SEARCH PUZZLE: "GETTING AROUND"

The following words are located in the enclosed puzzle. Please find them.

**AIRPLANE, BUS, CAR, BICYCLE, SHIP SUBWAY, RICKSHAW, CARRIAGE, TRAIN.**

.. By Anupama Kattoju (19 yrs.)
Mahway, NJ

(Answers in the next issue)

```
AZQYBLOTEFGHIJKLMNOPQRSTUVWXYZQMBTOPSMLESWLAKMASDFGHJKLMNOPUIY
BICYDLQRZBCDEFGKLLPPNNDDSABCDEFGHIJKLMNOPQRSTUVWXYZASDFGHIJKLM
CULVERBATEMONEYQSPRNLMOTABCDEFGHIKLJEALKFASDFGHJKLMCERWASDFGHJ
DTSPQRSIJKLMANNEQUINOPQRSTUVWXYZAIPTLAEWQRTTYUIOPOADAFESKLJWQE
RATQRSTNKYDOLPPLZFAMEQRSTUVWXYZAIPTLBEFRTWERTYUIOPLKMJNHYBGTVF
AMBCDEFGHIJKPQRMYGBNFRSTUVWXYZABCLMYAQWSERFTGHYJUIOLKOPOYIVCXE
CDEFGHIJKLMNROPQRSTUVWXYZABCDEFGOIPQASDFEWRTYUIOPLKJHGFDSAZXCV
AETSPOTYBANOIQRSTUVWXYZACERLNPATPGQSQWERTYUIOPLKJHGFDSAZXCVNMK
FBUTQPUZCBOPARSTRPLNACBTYGANPRCOTFIDASDFGHJKLPOIUYTREWQASDFRET
GCDEFGHIJKLMNOPQURSTUVWXYZDELTAPESIPUIOPLKJUHYGTFRDESWQAZXCVBN
HOMESAMESWLALKINGTNOPQRSTUVABCDRSTUASDFGHIJKLMNOPIRESFTLTYUIJN
IPNOFGAPTKNIWALKINGASDEFGGUKIABEKIABUCDEFGGUHIJKMNHYUIOPLKNHBG
JOSTUVIXYSABCDEIFGHIJKLMNOPQRSTUVWXABCDEFGHIJKLMNOPQRSTUVWXYZA
KANGAROOKSBUTTLNOPTJYZABCDEFGHIJKLMNOPQUSTUVWXYZASDFGHJKLMNADT
LBMOPQRCTLYZUUBGHIJKLMBCDEGHIJKLMNOPQRSTUVWXYZJKLMASDFGHJKLMNO
YABWUSMALNIQPPCBAZBTMYZFORTSPLYENALPRIASDFGHASDFGHJKLMNBVCXZQW
NIARFREQFZTFLYNOTZPQRSTUVWXYZABCDEFGHIJKLMNOPQRSTUVWXYZASDFGHJ
OLBSNOPETABCDEFGHIJKLMNOPQRSTUVWXYZASDFGHIJKLSHIPTYHGBVCXZASDF
PFYDOTSABCDEFGHIJKLMNOPQRSTUVWXYZASDFGHIJKLMNOPTLOPUSUTHIENGES
QRSTUVWXYZEFGHIJKLMNOPQRSTUVWXYZATDSAGHJKLMNBVCXZQWERTYUIOPLMK
RABCDEFSUBGHIJKLMNOPQRSTUVWXYZABCDEFGHIJKLMNOPTRSTUVWXYZASDFGH
TEDSAZXCVBQWRTEYUIOPLKMNJHBGVFREDXSAZQWERTYUIOPLKJHGFDSAZXCVBN
RSTUVWXYZABCDEFGHIJKLMNOPQRSTUVWXYZASDFGHIKLJHNBVCXZAQWERTYUIO
ABCDEFGHIJKLMNOPQRSTUVWXYZASDGHUIOTREWQAZXSDCFVGBHNJMKOPLIUJHY
IJKLMNOPQRSTUVWXYZASDFGHJKLMNOIUHBVCXZAQWSEDRFTGYHUIJNHBGTFVCD
NAHSKCIRPOIKJUMNBHYGTFRDESWQAZXCVBNMLPOKIJUYHGTBVFREDCXSWQAZSW
YAWBUSGFDSAZXCVBTGFRDESWAELCYCIBCGFDSAQWERTYUIOPLMKJNBHGVFRDCX
ZCXCVTGHETBSDXERASDFFGASDFGHHJKLPOIUYTREWQAZXCVBNMKLJUIOPRFDCX
CAACARRIATEREGAIRRACASDFGHJKLPOIUYHGTRFDEWSAQZXCVBNMJKLOPIUJHY
WAHSKCIRDSAZXREWQADFGHJKLPOIUYTREWQZXCVBNMKLOPIKJUHYTGFREDWSAR
```



కాలేజీ ఎలక్షనులు చురుకుగా సాగుతున్నాయి. సెక్రటరీ పదవికి పోటీ చేస్తున్నాడు సూర్యారావు. ఉపన్యాసం ఇలా మొదలు పెట్టాడు:

'మన కాలేజీకి వసతులు సరిగ్గాలేవు. ముఖ్యంగా కాంటీన్ లేదు. టెన్నిస్ కోర్టు లేదు. ప్రహరీ గోడ అసలే లేదు. ఈ ప్రహరీ గోడ లేకపోవుటవే కాలేజీ ఆవరణలోకి పశువులు వస్తున్నాయి, పందులు వస్తున్నాయి, మనము వస్తున్నాము. వీటిని రానివ్వకుండా అరికట్టుటకు నాకు వోటువేసి గెలిపించవలసిందిగా కోరుతున్నాను....'

—యన్ రామ కోటీశ్వరరావు, వినుకొండ


# We bring you 78 years of service. Dedication and Experience. . . . . .We bring you our image —

We bring you the experience and growth of 78 years of Banking Services.

The image that is solid, sincere and diversified with worldwide network of 60 Overseas branches/offices located over 14 countires spread out all over the continents. We have a wide network of about 1900 branches all over India.

The bank has thus over the years acquired an excellent national standing and an International status. We believe our success and image speaks for itself.

Please call for further information:

**Bank of Baroda**
(A Govt. of India Undertaking)

One Park Ave., New York, New York 10016
Phone: (212)578-4550

**Services:**
1. Deposits at Competitive Rates
2. Financing of International Trade
3. Foreign Exchange
4. Remittances to India and Other Countries.

Member FDIC

## TELUGU JYOTHI PEN PAL CONNECTION

We are starting this column to facilitate for the youngsters to know about the people and the happenings all over the United States and India too. Once we receive the following declaration completed and duly signed, we will publish the names in Telugu Jyothi. You can write to them provided that you have also sent in the signed declaration. .. Editor

---

### DECLARATION

NAME: ____________________; BIRTH DATE: ____________________

ADDRESS: ________________________________________

HOBBIES: ________________________________________

I ____________________ am participating in the Telugu Jyothi Pen Pal Connection. I agree that Telugu Jyothi, TFAS or any members of the Society are not responsible for any of the outcomes that may arise because of this column.

DATE: ________________ SIGNATURE: ____________________

Children under 18 wishing to participate in this Pen Pal Connection must have the signature of a parent or guardian.

I understand the above conditions and do not have any objection for ________________ to participate in the Pen Pal Connection.

DATE: ________________ SIGNATURE OF A PARENT OR GUARDIAN ____________________

Please mail to (including a stamp): Telugu Jyothi Pen Pal Connection
c/o Anupama Kattoju, 2 Sockman Boulevard
Mahwah, NJ 07430

Good Luck.........Welcome..........Good Luck..........Welcome............ Good Luck....

IATA

**With Best Compliments From**

*"For a fare deal ........" dial*

"మీ ప్రయాణ సౌకర్యాలకు, వసతులకు మమ్మల్ని సంప్రదించండి. మీ రక్షణే మా కర్తవ్యం"..................

**SKYLINE INTERNATIONAL TRAVEL CORP.,**

307 East 44th. Street Suite 514
New York, N.Y. 10017

*All domestic and International Travel.*
*Prompt and Excellent Service.*
*Competative Air Travel Fares.*

*For more information please call:-*
*Mr.VIVIAN*
*Chairman*

*Tel : 212-573-9016*
*212-370-9392*
*Telex : (ITT) 4941370*
*(answer back) SKYLINE*

# సుందరకాండము

— ఉషశ్రీ

## విభీషణుడు

హనుమంతుని మాటలు వింటూన్న రావణుని కన్నులలో అగ్నిజ్వాలలు రేగాయి. ఆగ్రహోదగ్రుడై పళ్ళు పటపట లాడించి—

ఈ వానరునికి శిరచ్ఛేదం చెయ్యండి, అని ఆజ్ఞాపించాడు.

ఆవేశంలో ఉచితానుచితాలు విస్మరించిన అన్నగారికి రాజనీతి వివరించడానికి ఉద్యుక్తుడై విభీషణుడు:

రాక్షసేశ్వరా! క్షమాబుద్ధితో ఆగ్రహాన్ని విడిచి ప్రసన్న చిత్తంతో నామాటలు విను. లోకం తెలిసిన చక్రవర్తులెవరూ దూతను చంపరు. అది రాజ ధర్మ విరుద్ధం. ఇటువంటి పనిని ముల్లోకాలూ గర్హిస్తాయి. నువ్వు ధర్మశాస్త్రం తెలిసినవాడివి. అందునా రాజధర్మాన్ని నీకు మరొకరు బోధించ నవసరం లేదు. మంచి చెడ్డలు నీకు తెలియనివి కావు. అన్నీ తెలిసిన నీవంటి విద్వాంసుడే ఆవేశంతో ఇటువంటి అకార్యానికి దిగితే నీ శాస్త్రజ్ఞానం అంతా బూడిదలో పోసిన పన్నీరవుతుంది.

ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని దూత కృత్యానికి వచ్చిన వీనికి తగిన శిక్ష విధించు.

రావణ: విభీషణా! పాపకార్యాలు చేసేవారిని చంపడంలో దోషం లేదు. వీడు చేసిన ఘాతుకాలకు మరణశిక్ష విధించడం పాపం కాదు.

విభీషణ: లంకేశ్వరా! రోషంలో నీ వివేకం సరిగా పనిచేయడంలేదు. శాంతం వహించు. ఈ దూత చాలా అకార్యాలు చేశాడు. అయినా సజ్జనులయిన వారు దూతకు మరణశిక్ష విధించకూడదు. మరే శిక్ష అయినా వేయవచ్చు, అని ధర్మశాస్త్రాలు ఘోషిస్తున్నాయి. కాలో, చెయ్యో తీసెయ్యవచ్చు. కొరడాదెబ్బలు తినిపించవచ్చు. తల గొరిగించవచ్చు. అటువంటివే ఇంకే శిక్షలయినా వేయవచ్చు. అంతేగాని దూతకు మరణశిక్ష విధించడం ఈనాటివరకూ మనం కన్నదికాదు, విన్నదికాదు. ధర్మా ధర్మాలలో చక్కగా శిక్షణ పొందినవాడివి. మంచి చెడులు తెలిసినవాడివి. అంతటి నువ్వు కోపంతో ఈ అనుచితానికి సాహసించకు. లోక వ్యవహారంలో, ధర్మ ప్రబోధంలో, శాస్త్రజ్ఞానంలో నీ అంతటివారు లేరు.

దేవాసురులలో నిన్నెదుర్కొనగల పరాక్రమం గలవారు లేరు. ఇతఃపూర్వం వారందరూ నీ చేతులలో ఓడిపోయినవారే. లోకవిదితమయిన ఈ విషయాన్ని గ్రహించి కూడా నీ మనస్సుకు ఇష్టంలేని పని చేయిస్తున్నారు అంటే వారు మృత్యుదేవతను నెత్తిమీద పెట్టుకున్నారు.

నిశితంగా ఆలోచిస్తే ఈ కోతిని చంపడంవల్ల ఏమీ ప్రయోజనంలేదు. దీనిని పంపినవానిని చంపాలి. వీడు సజ్జనుడయినా, దుర్జనుడయినా స్వతంత్రించి ఏమీ చేయనూలేడు, చెప్పనూలేడు. తనను పంపినవారు ఏం చెప్పారో ఆ మాటలు చిలకలా పలుకుతాడు. అందుచేత దోషం వీనిది కాదు. వీడి ప్రభువుది.

కాదయ్యా! వీడిని చంపాం. వీడిని ఎవరు పంపారో మళ్ళీ వచ్చి చెప్పేవాడు ఉండడే. ఎందుకంటే సాగర లంఘనం అనేది మరెవ్వడూ చేయలేడు. దుష్టులూ, యుద్ధప్రియులూ అయి సముద్రం ఆవలవున్న రాజపుత్రులకు మన వార్త చెప్పి యుద్ధానికి తీసుకువచ్చేవారు ఉండాలి కదా!

ధైర్యసాహస పరాక్రమ సంపన్నులయిన నీవంటివారు సంగ్రామ సన్నద్ధులై నిలిచిన ఆ రాకుమారులకు రణకండూతి తీర్చే అవకాశం లేకుండా చేయడం న్యాయంకాదు.

ఇక్కడ ఎందరో శూరులున్నారు. గుణకులశీల సంపన్నులున్నారు. శస్త్రధారులున్నారు. వీరిలో ఏ ఒకరిని పంపినా ఆ రాకుమారులకు మన ప్రతాపాన్ని చూపిస్తారు.

అనడంతో రావణుడు సంతుష్టచిత్తుడయి.....

తమ్ముడూ! మంచిమాట చెప్పావు. దూతను చంపడం న్యాయం కాదు. కాని వీనికి శిక్ష వేయక తప్పదు. వానరాలకు వాలం అంటే చాలా ప్రీతి. ఆ తోకకు నిప్పుపెట్టి పంపడం మంచిది. కాలిన తోకతో తిరిగివెళ్ళిన వీని బంధుమిత్రులందరూ మనం చేసిన అవమానానికి తలలు వంచుకుంటారు.

అని సైనికుల వయిపు తిరిగి—ఈ వానరాన్ని తీసుకువెళ్ళి, తోకకు నిప్పంటించి, నగరం అంతా తిప్పండి....

అన్న ప్రభువు ఆజ్ఞ వింటూనే వారందరూ హనుమంతుని రెక్కలు పుచ్చుకుని కోట వెలుపలకు నడిపించి శృంగాటకంలో నిలబెట్టి పాతగుడ్డలు తెచ్చి తోకకు చుట్టడం మొదలుపెట్టారు.

మండువేసవిలో మహారణ్యంలో పుట్టిన దావాగ్ని క్షణాలలో విజృంభించినట్లు హనుమంతుడు శరీరాన్ని పెంచుతున్నాడు. గుడ్డలు చుట్టడం పూర్తికాగానే దాని నిండా నూనె పోసి నిప్పంటించారు.

అంతలో రోషం వచ్చిన హనుమంతుడు వాలాన్ని ఊగిసలాడించాడు. దూరంగా ఉండి చూస్తున్న వారందరూ ఆనందిస్తూ ఉంటే. ఆ తోక తగిలిన వారందరూ నేలకూలారు.

రామచంద్రుని శాసనాన్ని అనుసరించి నేను నడుస్తున్నట్టే ఈ సైనికులు వీరి ప్రభువు ఆదేశాన్ని పాలిస్తున్నారు. అందుచేత వీరిని చంపడం ఉచితం కాదు.

అని మరొక క్షణం ఆలోచించి—

రాత్రివేళ తిరగడంవల్ల ఈ లంకానగరాన్ని పూర్తిగా చూసే అవకాశం కలగలేదు. ఈ కోట దీనిలోని విశేషాలు పూర్తిగా చూసి వెళ్ళడానికి మంచి అదను దొరికింది, అనుకుంటూ ఉండగా రాక్షస యోధులు వాని చేతులు పట్టుకొని శంఖభేరీధ్వానాలతో నగరం అంతటా తిప్పటం మొదలుపెట్టారు.

సౌధ ప్రాంగణాలలో, భవనపు పై అంతస్తులలో రాక్షస నారీజనం నిలబడి ఆ వానరుని చూసి హర్షధ్వానాలు చేస్తున్నారు.

కొందరు స్త్రీలు పరుగు పరుగున సీతాదేవి దగ్గరకు వెళ్ళి—

ఓ మూర్ఖురాలా! నీతో మాట్లాడిన ఆ ఎర్రకోతికి తోక అంటించి మా యోధులు ఊరంతా త్రిప్పుతున్నారు. మంచి శాస్తి అయింది. అనగానే సీతాదేవి పద్మాసనాసీనయై, కన్నులు మూసి అగ్నిహోత్రుని స్మరిస్తూ—

ఓ స్వాహా వధూ వల్లభా! నా తపఃఫలం ఇంకా మిగిలి వుంటే పాతివ్రత్య దీక్షలో నా మనస్సు అచంచలంగా నిలబడి ఉంటే, నా భర్త ఏకపత్నీవ్రత నియమాన్ని విడిచిపెట్టకుండా వుంటే, అంజనానందునికి ఏ మాత్రం బాధ కలగకుండా చల్లగా ఉండాలి. రామునికి ఇంకా నా మీద దయవుంటే నా అదృష్ట శేషం ఏమయినా మిగిలివుంటే నేను రామదర్శనానికి ఉవ్విళ్ళూరుతున్నానని ఆయన గ్రహిస్తే సుగ్రీవుడు సత్యప్రతిజ్ఞుడై నన్ను ఉద్ధరించే సంకల్పంతో ప్రయత్నాలు సాగిస్తుంటే అగ్నిజ్వాలలు హనుమంతునికి మలయపవనాలు కావాలి అని సీతాదేవి అనుకుంటూ ఉండగానే అగ్నిహోత్రుడు శీతలకీలలతో ఆమెకు ప్రదక్షిణ చేశాడు. వాయుదేవుడు చల్లని తరంగాలను సీతాదేవి మీదకు నడిపించాడు.

యద్యపి పతి శుశ్రూషా
యద్యపి చరితం తపః


You have a friend



FOR YOUR EVERY BANKING NEED

STATE BANK OF INDIA

NEW YORK BRANCH
460 PARK AVENUE
NEW YORK, NY 10022
PHONE: (212) 371-5600

FLUSHING BRANCH
42-08 MAIN STREET
FLUSHING, NY 11355
PHONE: (212) 445-3900

MEMBER F.D.I.C.

* OUR SPECIALITY – BANKING BY MAIL *

SERVICES OFFERED

INTERNATIONAL BANKING
DEPOSIT ACCOUNTS
LETTERS OF CREDIT
COLLECTIONS
FOREIGN EXCHANGE

CHECKING ACCOUNTS
– Regular
– Business
– Money Market Account

INVESTMENT ACCOUNTS
– Money Market Certificates
– Certificate of Deposit

LOANS
Lines of Credit for
– Individuals
– Business

OTHER SERVICES
– Remittances/fund transfers by drafts, mail transfers and wire transfers

## విభీషణుడు (తరువాయి)

యదివా ప్త్రైకపత్నీత్వం
శీతోభవ హమామత॥

అక్కడ హనుమంతుడు వెనుదిరిగి తోకవైపు చూశాడు. అగ్నిశిఖలు ఆకాశానికి లేస్తున్నాయి. అయినా తోక చల్లగా వుంది. తెల్లబోయాడు. ఆలోచించాడు. రామకార్యార్థినయి సముద్రం దాటివస్తూంటే మైనాకుడు కూడా నాకు సాయపడడానికి వచ్చాడు. అటువంటప్పుడు అగ్నిహోత్రుడు నన్ను అనుగ్రహించడా!

సీతా అమ్మవారి మంచితనం, రాముని శక్తి, అగ్నిహోత్రునితో నా తండ్రి వాయువుకు గల స్నేహం ఇవన్నీ కలిపి ఈ అగ్నిని చల్లబరచి వుంటాయి, అని అరిచించి సింహగర్జన చేసి ఒక్క ఊపులో గగన వీధికి లేచాడు. నగర ద్వారతోరణం మీద కూర్చున్నాడు. ఒక్కసారి శరీరాన్ని సంకుచితం చేసి రాక్షసులు బంధించిన త్రాళ్ళు క్రిందికి వదిలేశాడు.

మరుక్షణంలో శరీరాన్ని పర్వతంలా పెంచాడు. ద్వారంమీద వున్న దూలాన్ని లాగాడు. దానితో తన చుట్టూ ఉన్న రాక్షసుల్ని నేలకూల్చాడు. ఒక్కసారి లంకానగరాన్ని కలయ జూశాడు. అగ్నిజ్వాలలతో నిండిన లాంగూలంతో అంజనానందనుడు ఆదిత్య మండలంలా వెలుగుతున్నాడు. (ఇంకావుంది)

## మందార మకరందాలు

సి.నా.రె

కలఁ డందురు దీనులయెడఁ
గలఁ డందురు పరమయోగిగణములపాలం
గలఁ డందు రన్నిదిశలను
గలఁడు కలం డనెడువాఁడు కలఁడో లేఁడో.

గజేంద్రుడు ప్రస్తుతం ఆర్తుడు. ఆర్తిలో అచ్ఛమైన సత్యమూర్తి పొగలుపొగలుగా పొరలుపొరలుగా కనిపిస్తుంది. భగవంతుడు అంతటా ఉన్నాడని అంటారు. అలా అనగా ఇతడు విన్నాడు. త్రికరణశుద్ధిగా నమ్మిఉన్నాడు. అయినా అప్పటిజంజాటంలో ఆజీవి బుద్ధిని సంశయం కమ్ముకుంది. 'కలడు కలం డనెడువాడు కలడో లేడో' అని గుంజుకున్నాడు ముడులువిడని ఆసంశయాత్ముడు. ఈ సంశయాత్ముడు ఇలా సతమతమవుతూ ఉంటే అనిశ్చయాత్ముడు ప్రహ్లాదుడు సర్వేశ్వరుని ఉనికి విషయంలో "సందేహము వల" దని చాటిచెప్పినాడు. ఇదీ ఈ ఇద్దరిమధ్యలో ఉన్న తేడా.

ఒక్క గజేంద్రుడే కాదు, ఈ లోకంలోని కోటానకోట్లజీవులు అప్పుడూ ఇప్పుడూ ఈ పెనుగులాటతోనే సతమత మవుతున్నారు–పరమాత్ముని అస్తిత్వాన్ని నిరాకరించలేక, నిశ్చయించలేక.

పరమ గభీరమైన ఈ బ్రహ్మజిజ్ఞాసను చిన్నచిన్నమాటలలో ఎత్తిచూపి, పామరులకుకూడా పరమాత్మతత్త్వాన్ని అందజేసినాడు పోతన్న.

ఇందుఁ గలఁ డందు లేఁ డని
సందేహము వలదు; చక్రి సర్వోపగతుం;
డెందెందు వెదకి చూచిన
నందందే గలఁడు దానవాగ్రణి! వింటే!

'సర్వం విష్ణుమయం జగత్'. ఈ లోకమంతా విష్ణుమయమే. ఇది తెలుగునాట బాగా వాడుకలో ఉన్నమాట. ఈ పద్యానికి ఇదే పునాది. అయితే కట్టడంలో పోతన్న పనితనం కొట్టవచ్చినట్టు కనిపిస్తున్నది. మొత్తం పద్యాన్ని పిండితే చేతి కందే సారం చిటికెడే!— దేవు డంతటా ఉన్నాడు. 'చక్రి' 'సర్వోపగతుడు' 'దానవాగ్రణి' వంటి మూడు నాలుగు పదాలను తీసివేస్తే మిగిలే మాటలు 'ఇందులు' 'అందులు' 'ఎందెందులు' 'అందందులు'. ఈ బిందుపూర్వక దకారాల పొందికలే ఈ పద్యంలో పొదిగిన అందాలు. ఈ అందాల అల్లికవల్లనే ఈ పద్యం నిత్యస్మరణీయంగా నిలిచిపోయింది.

ఎన్నో సందర్భాలలో నెమరు వేసుకోవడానికి ఉపయోగపడే పద్యపాదాలు పోతన్నవి. అందుకే అతడు 'ఇజం' ఎరుగని ప్రజాకవి.

దుండి మరో గడియలో ఏ ఢిల్లీలోనో ఉంటే ఆ వార్తను విన్న తెలుగువాడు వ్యాఖ్యానిస్తాడు-'అబ్బో! ఆయనకేం? ఇందు గల డందు లే దని సందేహము వల' దని.

## ఎండాకాలంలో ఒక ఊరు

గాలి ఆడదు
చెమట ఆరదు
ఈ ఆరుబయలు కారాగారంలాంటి ఊళ్ళో
ఊపిరి పీలుస్తున్న (న్నా)
గొంతును ఇలా అదృశ్యంగా
పిడికిట్లో బిగించేస్తున్న దెవరు?

తల కొండ మీంచి
ధారలు ధారలుగా ఈ క్షార జలపాతాలు
పచ్చి మట్టి ముద్దలా శరీరమంతా
మండే ఎండకు పరాధీనమై
జీవచ్ఛవంలా పడివుండడం...!

ఇక్కడే నదుల్లో
ఇసుక మహా ప్రవాహంలా
నీరేమో భూగర్భంలోకి పారిపోయింది
మంచినీళ్ళ కోసం పరుగెత్తే కాళ్లు
ఎడ్లబండ్లు
యేటి వొడ్డున కొనసాగే జీవన సమరంలో
తరతరాల పల్లె చరిత్ర
పీత నడకలతోనే గాలి పీలుస్తుంటే—
ఈ గాలి ఎంతకూ ఆడదు
—చెమట ఆరదు

అర్థరాత్రి ఉధృతంగా ఊగే వడగాడ్పు
వచ్చే నిద్రను చెదరగొట్టి అదరగొడుతుంది
అప్పుడే ఈ గాలి ఆడుతుంది
ఈ చెమట ఆరుతుంది

—నిఖిలేశ్వర్



శ్రీమతి విజయలక్ష్మి రామ కృష్ణన్ గారు ఉన్నవ విజయలక్ష్మి గా తెలుగు పాఠక లోకానికి చిరపరిచితులు. మన సంఘ యావజ్జీవ సభ్యులు. గత సంవత్సరం PRESIDENT'S GOLD MEDAL FOR SCIENCE TEACHERS AWARD పొందారు. ప్రస్తుతం RAPID CITY, SOUTH DAKOTA లో ఉంటున్నారు. ఈకథ "మల్లెతోట" కథ సంపుటం నుండి పునర్ముద్రితం. — కే.ఎ.

ఓటమి
విజయానికి
నాంది!

'చీలేకొద్దీ ఐక్యమవుతారు
పోట్లాడే కొద్దీ
సమన్వయం పెరుగుతుంది
కొట్లాడే కొద్దీ
కలిసికట్టవుతారు!'
తప్పుడు పన్లన్నీ
గొప్పగా వ్యాఖ్యానించబడతాయి

—సౌభాగ్య

# లతా కీటక సంవాదము

(విజయలక్ష్మీ రామకృష్ణన్, RAPIDCITY, S.D.)

ఏవో కొన్నిరోజులు మినహా, మనిషి జీవిత పర్యంతము సుఖ శాంతులు పొందలేడు. దైనందిన జీవితకార్యక్రమాలతో పోట్లాడి అలసిపోయిన కలత మనస్సులు శాంతిని యివ్వనూలేవు, పొందనూ లేవు. సాయంత్రం ఆరయ్యేప్పటికి దయానిధి ఒకసారి బద్ధకంగా ఒళ్ళువిరిచి, ఆవులించి కాగితాలన్నీ మూసిపెట్టి ఇంటికి కాళ్ళు సారించాడు. ఇంటి కల్లంత దూరంలో అత డుండగానే, వాకిట్లో కేరింతలు కొట్టూ గోడిబిళ్ళ ఆడుకునే అతని పిల్లలు, తండ్రిని చూచి దిక్కుముఖాలేసి లోపలికి వెళ్ళారు. అతడు ఇంట్లో అడుగుపెట్టేసరికి పిల్లలిద్దరు పుస్తకాలు చేత పట్టుకుని మూలల్లో నక్కారు. ఇంకా స్నేపటికి రెండు మూడు మట్టి గాజులు మాత్రంగల ఒకచేయి దయానిధికి ఒక అరకప్పు నీళ్ళకాఫీ అందించింది. చుక్క వదలకుండా త్రాగివేసాడతడు. నెలాఖరుకావడంతో అతనికి ఇంటివద్దనుండ బుద్ధికాక, వుత్తరీయం భుజానవేసికొని వీధిన పడ్డాడు.

పబ్లిక్ గార్డెన్సు ప్రక్కగా నున్న మేడలోంచి వినబడే రికార్డు సంగీతం అతన్ని పెడత్రోవ పట్టించింది. నెమ్మదిగా తోటలోనికి వెళ్ళాడు. చాలా ముఖాలున్నా యక్కడ. ఇంటివద్ద కరువైపోయిన చిరునవ్వులు, పకపకలు, విప్పారిన ముఖాలు అక్కడ కనుపించాయతనికి! క్షణకాల మానంతోష వాయువులు పీల్చేసరికి అతని వూపిరితిత్తులు పెద్దవైపోయినయి. చీకూ చింతాలేని కాలేజి కుర్రాళ్ళ పకపకలు వినగానే అతనికి కొంచెం యీర్ష్య కలిగనమాట నిజం! ఆ వెంటనె గాలిలో కదలిపోయే రంగురంగుల సిల్కుచీరలు చూస్తే అతనిలో అసూయ మరింత రగిలింది. అంత మనోహరవాతావరణంలోకూడ అతడు సుఖాన్ని పొందింది కొన్ని క్షణాలు మాత్రమే. అనతికాలంలోనే అసూయా సంతృప్తులతో నిండిపోయిం దతని అంతరంగం. నీరసించిపోయి పచ్చిపై మేనువాల్చి పాట వినాలని ప్రయత్నిస్తున్నాడు. ఇంతలో...

"అయ్యో - బాధ - నన్ను వదలవూ - భరించలేను"

దయానిధి వులిక్కిపడ్డా డార్తనాదం విని.

"పాపం! బావా! నీ దురదృష్టం. నాకేమీ జాలిగల్గడం లేదు నిన్ను చూస్తే, అయినా ఫరవాలేదులే. ఇది చివరిరోజు నీకు! ఇదే నీ తుదిబాట. అయినా చూడు - జీవితపు తుది ఘడియల్లోకూడా బాధకు జడుస్తావా నీవు?"

దయానిధి స్తంభించిపోయినా డాకటువైనమాటలు విని. నలువంకలా అతివేగంతో చలించిపోతున్న అతని దృక్కులు అకస్మాత్తుగ ఒక ఆకుపై - ఆఁ- ఆకుగాదు, ఆకుపై నిలిచి విలవిల లాడుతున్న చిన్న కీటకంపై నిలచిపోయాయి. ఆ ఆర్తనాదం తప్పక ఆ కీటకానిదే అయి వుండాలనుకున్నాడతడు. పరీక్షగా పరిసరాలు పరిశీలించాడు. ఆ లత ప్రక్కనే చిన్న రేకుపై వ్రాసియున్నది : Venus fly trap అని! విచిత్రమైనలత! తీయని చూపులతో కీటకాల్ని ఆకర్షించగల శక్తివుంది దానికి! మోసపోయి చేజిక్కిన పురుగులను గుప్పెట పెట్టుకుని తన ఆకలి తీర్చుకోగల సామర్థ్యమున్నది దానికి!

ప్రాణప్రయాణవేళ ఆ జీవి పడేబాధ చూచినా దయానిధి కళ్ళు చెమర్చలేదు. గడచిన జీవితానుభూతులకు నిదర్శన మది! మరింత వినగోరా డా లతాకీటక సంవాదాన్ని-

"లతా! నన్ను వదలవూ, సృష్టి ఇంత విశాలమైనదే: నీ ఆకలికి నేనే బలికావాలా?"

"సృష్టివిశాలమైనదే. కా దనను. కాని నాకు నీపై ప్రత్యేక ఆకర్షణలేదు. నన్ను జూచి భ్రమలో పడ్డావు. ఆవేశంలో ఆలోచించలేకపోయినావు. దగ్గరచేరావు. నేను బంధించాను. మరి విడుదలలేదు నీకు.

"నిజమే లతా నిజమే! కాని తాత్కాలికోద్రేకాలకు లొంగిపోవడము, తప్పు చేయుటమూ జీవుల లక్షణమేగద! దానికింత కఠినశిక్ష విధించాలా?"

"జీవుల లక్షణం కాదయ్యా-జంతువుల లక్షణం అను! మీ పశుప్రవృత్తులపై నా కెట్టి గౌరవం లేదు సరికదా - సానుభూతికూడ లేదు. ఐనా, ఏ సిద్ధాంతాల్ని పురస్కరించుకొని చేజిక్కిన ఆహారాన్ని వదిలిపెట్టమని అడుగ గల్గుతున్నావ్?"

"ధర్మ సిద్ధాంతాలు, 'అహింసా పరమోధర్మః!' అని మానవులు అన్నారే, నీవు వినలేదా?"


INDIA BAZAAR

FOR FINEST INDIAN GROCERIES & LATEST TELUGU VIDEO MOVIES

VISIT US AT

INDIA BAZAAR

42-65 Main St., Flushing, N.Y. 11355
(718) 358-5252
OPEN 7 days 10:00 AM to 7:30 PM

NEW JERSEY
170 South Main St., Metuchen, N.J. 08840
(201) 549-8444
Tue-Fri 2:30 PM-7:30 PM
Sat-Sun 11:00 AM-7:30 PM (Monday closed)

204 Hudson St., Hoboken, N.J. 07030
(201) 653-8116
Mon-Fri 4:00 PM-8:30 PM
Sat-Sun 10:00 AM-7:30 PM

GANESH GROCERIES

72-26 37th Ave., Jackson Heights, N.Y. 11372
(718) 458-7100
OPEN 10:00 AM to 7:30 PM, closed Tuesday

42-75 Main Street, Flushing, N.Y. 11355
(718) 961-9311
OPEN 10:00 AM to 7:30 PM, closed Monday

COME TO OUR STORES
WHERE QUALITY COUNTS
MORE AND COSTS LESS

Mail orders shipped everyday by UPS/cod

GANESH GROCERIES

"ఛి, మానవుల పేరెత్తకు, నాకు మీమీదవున్న సద్భావంకూడ మానవులంటే లేదు. 'అహింస' అంటావు! సరే విచారిస్తాను. కాని. కీటకమా - నీవు జంతువై వుండికూడ అహింస అన్నపదా న్నెలా వుచ్చరిస్తున్నావ్?"

ఆ ఆకు చుట్టు ముళ్ళున్నాయి. మధ్యలో ఒక పెద్ద యీనెవుంది. దయానిధి చూస్తుండగానే ఆ ఆకు మధ్యనుంచి ముడుచుకుంటూంది. చుట్టు వున్న ముళ్ళు దగ్గరకు చేరుతున్నాయి.

"ఆఁ! ఏమిటి? తలుపులు మూసేస్తున్నావు? అబ్బా! ఊపిరాడ్డం లేదు. అమ్మో యీ లత ఏమిటి? జిగురుగావుంది. శరీరంలో ఏ భాగం కదల్చలేకుండా వున్నాను. అబ్బా! నరాలు తోడుకు పోతున్నాయి. లతా! నీకు పుణ్యముంటుంది. నన్ను పోనియ్యవూ?"

"పుణ్యమా - పుణ్యమెందుకు? నీకు పునర్జన్మలో నమ్మక ముందేమిటి?"

'ఇదివరకులేదు. కాని యిప్పుడు కలుతోంది.'

ఇహపరాల రెండింటిలో మొదటిదానిలో మాత్రమే నమ్మకమున్న జీవులకుకూడ ప్రాణప్రయాణవేళ కించిత్తు పరలోక ధ్యాసకల్గడం విచిత్రం- అనుకున్నాడు దయానిధి.

"పునర్జన్మలో నమ్మకంకాదు నీకు గల్గింది. నీవు పునర్జన్మను వాంఛిస్తున్నావిప్పుడు నిజమేనా?"

"నిజమే"

"అయితే చెప్పు కీటకమా! ఎలాంటి పునర్జన్మను కోరుకుంటు న్నావు నీవు?"

"..............."

"భయపడుతున్నావుగదూ చెప్పటానికి"

"..............."

"అహ్హహ్హ ...పోనీ, నేనే చెప్తానులె, నిజంమాత్రం ఒప్పుకో ఏం?"

"..............."

"మరుసటి జన్మలో నీవు నాలాంటి లత కావాలని కోరుకోటం లేదూ...."

"ఔను. నీవు నాలాగ కీటకం కావాలనికూడ వాంఛిస్తున్నాను" అన్నది కీటకం చాల వుద్రేకంగా.

"జీవితపు తుది క్షణాల్లోకూడ నీలో పశుప్రవృత్తులు రేకెత్తుతునే యున్నాయి. హ్హ-పగసాధించా లనుకుంటున్నావా? ఏమి మీసంస్కారం?"

"పశుప్రవృత్తులని మాటిమాటికి చెప్పుతావు? జంతువులకు జంతు లక్షణాలుంటే అదేమీ అసహజమైనదిగాదే!"

"చివరి వుద్రేకాలా? చాల తీవ్రంగా మాట్లాడుతున్నావ్?"

"క్షమించు"

"ఏం! అప్పుడే భయపడిపోయావేం! మరి నేనెలా క్షమిస్తాను? నీవెలా క్షమించమని అడుగుతున్నావు? క్షమించటం దేవతల వంతనిగా మానవులు వర్ణించింది! అయినా ఒకటిచెప్తాను. నిన్ను బంధించటం-నీవు నశించిపోవటం, నా ఆకలికి సంబంధించిన విషయం! కేవలం సాటిం కోసం నిన్ను చంపా ననే పాపం నా కంటదు. దానికి నాకేమి శిక్ష విధింప బడదు సృష్టికర్త కోర్టులో!"

"సరే; ఇంకేమి వినలేను. విసిగించి విసిగించి ప్రాణాలు తీస్తేనే గాని నీకానందంలేదా?" కీటకం గొంతు కంపించింది.

కొన్ని క్షణాలు నిశ్శబ్దంలో దొర్లిపోయాయి.

"కీటకమా! దేనికొరకు అంత మౌనంగా ఎదురుచూస్తున్నావు? నాకు దయగల్గుతుందని యింకా ఆశవుందా నీకు?"

"నీ దయకొరకుకాదు నేనెదురు చూస్తున్నది - జీవితపు చివరి క్షణాలు దగ్గరకొచ్చాయని చాలసేపు భయపడ్డాను. కాని యిప్పుడవి దూరమైపోతున్నాయని విచారిస్తున్నాను. వానికొరకే నా నిరీక్షణ!"

"నా రెండవ ప్రశ్నకు సమాధానమియలేదే!"

"ఏ ఆశలూ లేని క్షణాలివి నాకు! జీవితంలో మొదటిసారిగా ఇట్టి అనుభవం గల్గింది. ఎంత విపత్తులోవున్నా చాల శాంతిగావుంది నా కిప్పుడే....యీ చివరిక్షణాల్లో మరల ఏ ఆశా నాలో ప్రవేశించగూడ దని గాఢంగా వాంఛిస్తున్నాను. లతా! ఆలసించక, నీ ఆకలి తీర్చుకో. గ్రహించాను, నీవు చేసేపని తప్పు కాదని. నీ సహజధర్మాల నధిగమించేసాహసం లేదు నాకు. ఒక జీవి బ్రతకాలంటే మరొక జీవి బాధ చాల అవసరం!"

దయానిధి ఆశ్చర్యపోయా డా మాటలు విని! ఆత్రంగా చూచా డా లతవంక! మరింత ఆశ్చర్యం, ఆ లత నిలువెల్ల వణికిపోతూంది....

"ఎందు కలా వణికిపోతున్నావ్ లతా....ఏమి టీ నీరు? జిగురుగా లేదే-నన్ను నీపై బంధించి వున్న జిగురుపదార్థమంతా కరిగిపోతోందే - నన్ను నీవు విడచినా ఇక నేను పోను- నీ ఆకలి తీరేవరకూ - అయ్యో!. ఇది నీ కన్నీరు?.... ఎందుకేడుస్తున్నావ్ - లతా! నీ గడుసు తనమంతా ఏమైపోయింది?"

"కీటకమా....ఇక నీవు పో....నా ఆకలికి నీవు బలికావద్దు! నన్ను క్షమించు."

"(నవ్వుతూ) క్షమించటం మనిద్దరి ధర్మమూకాదుగా- లే- పిచ్చిదానా- ఆకలిగా లేదూ. - వూఁ- లే మరి...."

ఆ నవ్వు చాల ప్రశాంతంగా వుంది. గాఢమైన వైరాగ్య భావమేదో, క్రొత్తగా ఆర్జించుకున్న జ్ఞానంతో కలసిపోయి ఆ నవ్వునంత అందంగా చేసింది. ఏ మాత్రపు వ్యంగ్యపు ఛాయలూ ఆనవ్వు నావరించి లేవు.

సొమ్మసిలిపోయిన లత అలా క్రిందకు తల వాల్చటంలో తనకేదో దివ్య సందేశాన్నిచ్చినట్లు, దయానిధి ఒకానొక విచిత్రమైన అనుభూతి పొందాడు. మరి ఆగి ఆ దృశ్యాన్ని చూడలేక ఇంటికి నడిచాడు. రాత్రంతా కలతనిద్ర. మరునాడు సాయంత్రం వరకూ ఆఫీసు పని. కాని, ఆ లతా కీటకాలు మాటిమాటికి మెదులుతున్నాయి దయానిధి మనస్సులో! ఆగలేక మరల వెళ్ళా డక్కడకు.

కంటి కగుపడ్డ దృశ్యం అతని వూహాకతీతమైనది. నివ్వెరపోయా డా చోటు చూచి! లతాకీటకాలు రెండూ ఒకక్షణాన్నే తుదిశ్వాస కాబోలు! ఆకు చాల విప్పారివుంది. ఆకు మధ్యలో కీటకం సుఖనిద్ర పోతున్నట్లుంది. వాతావరణం చాల ప్రశాంతంగా వుంది. అప్రయత్నంగా దయానిధి రెండు కన్నీటి చుక్కలు రాల్చాడు. ఏనాడో యింకిపోయిం దనుకున్న అతని కళ్ళ అడుగున నీటి జల మరల ఆనాటికి చెమర్చింది!

పిల్చాయి


NEWLY OPENED

CHAND PALACE

CHAND PALACE
EXOTIC INDIAN CUISINE
79 Washington Street • Morristown, New Jersey
(201) 539-7433

Buffet & Ala Carte Luncheon
Private Banquet Room For Up To 35 People
Catering
DAILY LUNCHEON & DINNER SPECIALS
Seafood, Vegetarian & Meat Dishes prepared with mild, medium or hot spices. Enjoy authentic Indian tandoori entrees brought sizzling to your table from our charcoal clay oven.

*Bring your own wine*

Open for Dinner 7 Days 5 p.m. to 10:30 p.m.
Lunch Monday thru Saturday 11:30 a.m. to 2:30 p.m.

(201) 937-4777

KASTHURI POTHIRAJ, M.D.

OBSTETRICS AND GYNECOLOGY

BY APPOINTMENT

330 Livingston Avenue
(Professional Building)
New Brunswick, NJ 08901

Live the good life.

**THE EQUITABLE**

Financial Services

The Equitable Life Assurance Society of the United States, N.Y., N.Y.

THOGA VISWAM

(201) 499-9825

Low cost TERM-LIFE insurance designed to fit for the needs of your family.

PREFERRED ANNUAL PREMIUM FOR $200,000

| | Age30 | Age40 | Age50 | Age60 |
|---|---|---|---|---|
| MALE | $242 | $286 | $653 | $1470 |
| FEMALE | $221 | $259 | $604 | $1227 |

Discount at $500,000 and $1,000,000

Please contact me also regarding:-

Universal life, Whole life and Single premium policies. IRA, KEOGH, SUPER IR New DISABILITY INCOME and HEALTH Insurance.

MY INTEREST IS IN YOU AND YOUR WELFARE



**FOR SPECIALIZED & PERSONAL CARE**

**FROM NEWBORNS TO TEENS**

VIJAYA RADHAKRISHNA, M.D.,F.A.A.P.

(Over 15 Years of Experience)

**OFFICE HOURS BY APPOINTMENT**

OPEN MONDAY - SATURDAY

57 Brunswick Woods Dr.
East Brunswick
NJ 08816

**(201) 390-7552**

1034 Stelton Road
Piscataway
NJ 08854

**(201) 981-1399**


**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**

( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )

77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

MEMBERSHIP APPLICATION FORM

19___( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ______________ LAST ______________ FIRST

SPOUSE: MR/MRS DR/MS ______________ LAST ______________ FIRST

CHILDREN/ DATE OF BIRTH ______________ ______________

ADDRESS: ______________ NO./STREET/APT.NO.

______________ CITY/STATE/ZIP CODE

PHONE: ______________

OCCUPATION: ______________ MEMBER'S ______________ SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE______________ SIGNATURE______________

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $18./YR.
( ) SINGLE $12/YR. ( ) STUDENT $6/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS C/O RAMAKRISHNA CHALIKONDA, 3 DARBY ROAD SOMERSET, NJ 08873, (201) 873-2420.

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

DR. B. RAMAMURTHY, THE FAMOUS NEURO-SURGEON FROM INDIA AND THE 1987 RAJA LAKSHMI AWARD WINNER WILL BE VISITING THE UNITED STATES BETWEEN JUNE 9TH & JUNE 13TH, 1988. HE WILL BE RECEIVING THE K.V.RAO-JYOTHI RAO AWARD PRESENTED BY THE TELUGU FINE ARTS SOCIETY DURING A FUNCTION ON JUNE 11TH 1988. THOSE WHO ARE INTERESTED TO MEET HIM OR ARRANGE MEETINGS WITH HIM ARE REQUESTED TO CONTACT: RAMA K. CHALIKONDA, (201) 873-2420 OR K.V.RAO (718) 886-4647.

Change in address form:

Name: ______________

Address: ______________

City, State, Zip code: ______________

Editorial Committee: Dr. Kidambi Raghunath, Dr. K.V. Rao, Dr. K.V.R. Chary, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala

ANSWERS TO THIS MONTH'S QUESTIONS OF THE MONTH

(The author prefers to give answers to this month's 20 questions in an essay form. It shouldn't be difficult to fish out all the answers).

SILK : According to the legend, a silkworm cocoon fell into the cup of hot tea which Empress Si-Ling Chi of China was sipping under a mulberry tree. The hot tea melted the gum holding the fibres of the cocoon, and when Chi tried to take the cocoon out, the long continuous fibre was unravelled. This was the beginning of the silk industry. China guarded the secret of silk production tightly, but engaged in extensive trade in silk fabrics and established a 6000 mile "silk route or road" from China to Italy and Greece (Where civilisation was highest and trading was best) from Sian (it was actually a caravan route) along the Great wall of China to NW China, pass Takla Makan desert, pass Parinus mountains cross Afghanisthan to Levant on Meditarrian coast, from where it used to go by sea. Trade with India was done thro Khyber Pass from Afghanistan.

Japan by 3rd cent and India by 4th cent AD started producing their own silk and later on, almost every country in the world started producing. It is a cottage industry (upto production of cocoons) in most countries; presently China, India Russia and South Korea produce most. The adult silkworm female moth does not fly and lives only for 2 or 3 days, but lays 500 eggs. Males also do not live long. These eggs are placed under controlled temparature conditions with enough mulberry leaves, when they slowly go thro their life cycle; the larvae take one month to grow fully and make the cocoon, wherein some 600 to 900 meters of long continuous fibre (which is 2 filaments thick, glued by sericin) is woven.

The cultivation of silkworms for producing silk is called sericulture, and each industrialist has his own secret method for higher yield. Most commonly used silkworms are mulberry silkworms (Bombyx mori) which can live on lettuce leaf and other foliage as well. Tussah silkworms (Anthrea peryl) live on oak leaf; produce 'wild' silk with irregualr and coarse fibre. Bombyx moths break the cocoons when they come out (and so make the cocoon useless for the fibre) while Anthrea species come out thro' an opening they carefully make in the beginning. That's why Bombyx moths are killed in their larval stage after the cocoons are fully built (except those wanted for breeding purposes) by hot water or steam, which removes the glue also, and then the fibre is obtained. 110 cocoons are needed to make a tie; 630 worms, eating 35 lbs mulberry leaves, can make enough fibre for a blouse.

Silk is an animal fibre like wool, made up of protein; has a sheen, has good affinity for dyes; retains heat best of all known fibres, has very little static; It is the strongest of all natural fibres -stronger than steel fibre of equal diameter; it is 'luxury' fibre; it is the 'miracle' fibre; thinnest of all natural fibres; can hold as much as 11% of its weight in water (c.f.cotton 8% and nylon 4%, wool 2%) and so absorbs sweat better. Silk is both resilient and elastic and lasts long.(Charlemagne's coronation robe, made of silk in 800 AD still in good shape in St Peter's Church in Rome). Decomposition takes place above 170 C. Silk fibre from both species of moths, do shrink slightly in length but not in width. Crepe, China silk, India silk, Fuji silk, Habutai, Satin, Organza, Bangalore silk are all cultivated silks. Bangalore silk does not shrink so also Dupioni whichis made of double stranded silk fibre. Shantung silk is made from wild silk. Raw silk is silk with glue still on (sericini).

Silk blends with other fibres well except wool : India silk batiste, Belgaum silk batiste, China silk batiste, silk Shadowcheck - all have 55% silk and 45% cotton. Costik has 60% cotton and 40% silk. Even silk-wool clothes are made; but for some reason they are not that popular. In USA, Patterson, NJ and Reading, PA are the main producers of silk fibre and industry.

---

Answer to the Question of the month of March 1988.

Q: Amongst the US Paper Currencies, which two of them do not have portraits of ex-Presidents?

A: The $10 & $100 bills carrying portraits of Alexander Hamilton & Benjamin Franklin respectively.

**QUESTION OF THE MONTH; APRIL 1988.**

Q: In Roman numerals, the year 1988 can be written as MCMLXXXVIII - a total of 11 letters. What year so far used the most letters in its Roman equivalent? And what will be the next 11 letter year? ......................(Answer in the May 1988 issue)

... Compiled by Dr. K.V. Rao, Flushing, New York.

# శోభ సిల్కు చీరెలు

# SHOBHA SILK SAREES

ప్రత్యేకతగన్న, నాణ్యమైన
కాంచీపురప్పు సిల్కు చీరెలు కాంచీపురప్పు ధరలతో

PURE KANCHIPURAM SILK SAREES AT KANCHIPURAM PRICES

## AT

# UNITED INDIA

## యునైటెడ్ ఇండియా షాపులో

ఇవేగాక, మావద్ద పచారీ సామానులు, దినుసులు, పండ్లు
కూరగాయలు కూడా లభించును.

INDIAN GROCERIES, SPICES & FRUITS

143-01 Holly Avenue
Flushing, New York 11355
(718) 359-1959

NEAR HINDU TEMPLE, FLUSHING, NY

(న్యూయార్క్ హిందూ దేవాలయమునకు అతిదగ్గరలో)

# SAPNA SAREES & APPLIANCES

## SALE SALE SALE

**Diwali Sale - Oct. 2nd – 28th at**

**SAPNA SAREES & APPLIANCES**

116 East 28TH Street (Between Park & Lexington Avenues)
New York, NY 10016 • (212) 689-6182

**Open 7 Days – Mon.-Sat. 10 am – 7 pm • SUN. 1 – 7 pm**

### APPLIANCES

| | |
|---|---|
| Oster Blender plastic 220V | $32.99 |
| Oster Rice Cooker 220V 5-cup | $32.99 |
| Oster Hair Dryer 110/220V | $11.99 |
| Electric Stove Single 220V | $14.99 |
| Coffee Grinder 110V Regal | $11.99 |
| Hand Mixer HB, Sunbeam 110V | $11.99 |
| Food Processor 220V Sunbeam | $39.99 |
| Sunbeam Iron 220V | $19.99 |

### MISCELLANEOUS ITEMS

| | |
|---|---|
| Blood Pressure Unit LCD | $29.99 |
| Blood Pressure Unit (Manual) | $13.99 |
| Thermometer Digital | $5.99 |
| Gas Lighter | $2.99 |
| Plastic Playing Cards 2-pack | $2.99 |
| Parker Ball Pen doz. | $15.99 |
| Alarm Clock Radio 110/220V Battery back-up | $14.99 |
| VHS Tape T-120 (Sony, Panasonic, JVC) | $3.49 |
| VHS Head Cleaner Wet | $9.99 |
| Sony HF 60 Each | .69¢ |
| Nail Clipper | .50¢ |
| Film Kodak 100 – 24 Exp. | $2.25 |
| Film Kodak 110 – 24 Exp. | $2.25 |
| Wilkinson Blade | $4.49 |

### SAREES, SUITINGS

| | |
|---|---|
| China Silk Plain Best Quality | $9.99 |
| China Silk Print | $12.50 |
| High Count Chiffon Print | $17.50 |
| Royal Diamond Silk Paloo | $20.00 |
| Window Palace Dobby Paloo | $35.00 |
| Gold High Count Chiffon Paloo | $35.00 |
| Computer Silk | $25.00 |
| Reshme Patli Paloo w/blouse piece | $35.00 |
| Shirtings – Poly or Cotton | $2.50/Yd |
| Men's Suitings 100% Poly | $4.50/Yd |
| Salwar/Kamez/Dupetta (3 pc. material) | $15–$30 |
| Salwar/Kamez/Dupetta Material. | $1.99/Yd |
| Petticoats | $5.00 |

**Call 689-6182**
**for our best sale prices on**

- ☆ Cameras
- ☆ Microwave Owens
- ☆ VCR's
- ☆ Camcorders
- ☆ TV's
- ☆ Telephones
- ☆ Watches
- ☆ Luggages
- ☆ Stereos
- ☆ Cosmetics

**+ many many more items!**

★ ★ **116 East 28TH Street** ★ ★
(Between Park & Lexington Avenues)
New York, NY 10016
**Tel: (212) 689-6182**

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF
•
LARGE SELECTION OF COLOR TV'S
•
STEREO
•
LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS
•
MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES
•
ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES
•
LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS
•
CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 651-6969 / (718) 651-6971

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**

Open 7 Days A Week ★ 14 Years of Savings & Service